రంగారెడ్డి

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www sa suryaa com T/TG/2024/ 225/9690/1229
పేజీలు : 08 వెల : 04/-
ప్రచురణ : హైదరాబాద్ సంపుటి : 01, సంచిక : 40, ఎడిటర్ : పోలగోని రాజేష్, బుధవారం 02-4-2025

## నేడు వక్ఫ్ బిల్లుపై సమగ్ర చర్చ

2లో

## పేదల ఆత్మగౌరవం పెంచేలా సన్నబియ్యం పంపిణీ

2లో



# లెక్కలు తీస్తే బొక్కలు విరుగుతాయ్

- హెచ్‌సీయూ భూములపై రామేశ్వరరావు కన్ను
- హెచ్‌సీయూ భూములపై ఆనాడు కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడలేదు
- ఘాటుగా స్పందించిన టీపీసీసీ మహేశ్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఏప్రిల్1:** హెచ్‌సీయూ భూముల వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. అన్ని యూనివర్సిటీల భూములపై సర్వే వేయించి కాపాడాలని ముఖ్యమంత్రికి రిక్వెస్ట్ చేస్తానన్నారు. లెక్కలు తీస్తే బొక్కలు విరుగుతాయన్నారు. హెచ్‌సీయూ కోసం ఇందిరా గాంధీ 2500 ఎకరాలు ఇచ్చారని తెలిపారు. కేటీఆర్, కిషన్ రెడ్డి చేతిలో చెయ్యేసి చెప్పు బావ అనే లాగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రామేశ్వర రావు కన్ను హెచ్‌సీయూ భూములపై పడిందన్నారు. కోర్టులో ఉన్న కారణంగా భూములను కొల్లగొట్టలేకపోయారని తెలిపారు. హెచ్‌సీయూ అన్యాక్రాంత భూముల్లో మై హెూం విహంగ భవనం వెలిసిందంటూ వ్యాఖ్యలు చేశారు. హెచ్‌సీయూ భూముల్లో మైహెూం భవనాలు కట్టారని... అప్పుడు బీజేపీ ఎందుకు

మిగతా 2లో

## హెచ్‌సియూ భూ వివాదంపై

# ప్రభుత్వం దృష్టి

- మంత్రులతో సిఎం రేవంత్ సమీక్ష
- విపక్షాల విమర్శలకు స్పష్టమైన సమాధానం
- బిల్లీరావు చేతిలో ఉన్న భూములను కొట్లాడి సాధించాం
- మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, శ్రీధర్ బాబు



ప్రభుత్వ పనికి అడ్డుతగిలితే ఉపేక్షించేది లేదని మంత్రి హెచ్చరించారు. సచివాలయంలో నిర్వహించిన మంత్రుల మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. కంచె గచ్చిబౌలి భూములపై బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హెచ్ సీయూ ఇంచు భూమి కూడా ప్రభుత్వం తీసుకోలేదన్నారు. హెచ్ సీయూ భూములను గుంజుకుంటున్నారని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలనే తమ ఆలోచన అని అన్నారు. 13 ,01,2004 వరకు ఆ భూములు హెచ్ సీయూవేనని చెప్పారు. ఆ తర్వాత 2004 లో బదలాయింపు కింద హెచ్ సీయూకి పక్కనే 397 ఎకరాలను ప్రభుత్వం కేటాయించిం దన్నారు . ఆనాటి ప్రభుత్వానికి హెచ్ సీయూ 400 ఎకరాలు ఇచ్చిందన్నారు. బిల్లీరావు అనే వ్యక్తి చేతిలో ఇన్ని రోజులు ఆ భూమి ఉందన్నారు భట్టి. ఆ భూమి తమదేనని బిల్లీరావు సుప్రీంలో రిట్ పిటిషన్ వేశారని చెప్పారు. 2014నుంచి2013 వరకు ఆ భూములను బీఆర్ఎస్ ఎందుకు పట్టించుకోలేదని భట్టి ప్రశ్నించారు. వేల కోట్ల భూమిని 400 ఎకరాలు ప్రైవేట్ వ్యక్తికి ఎలా అప్పగిస్తాం. ప్రభుత్వ భూమి ఇంచు కూడా వెళ్లకూ డదని కేబినెట్

మిగతా 2లో

**హైదరాబాద్, ఏప్రిల్1 (ఆర్ఎన్ఎ) :** హెచ్‌సియూ భూ వివాదంపై వస్తున్న విమర్శలను తిప్పికొట్టేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ విషయంలో నిజానిజాలను ప్రజల ముందుంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సిఎం రేవంత్ అధ్యక్షతన పలువురు మంత్రులు కమాండ్ కంట్రోల్ రూమ్‌లో భేటీ అయ్యారు. ఈ భేటీలో పూర్వాపరాలను చర్చించారు. అనంతరం మంత్రులు భట్టి, శ్రీధర్ బాబులు సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన ఆస్తి, ఒక అంగుళం భూమిని కూడా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడంలేదని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ విషయంలో కొంతమంది వ్యక్తులు, కొన్ని పార్టీలతో అనుసంధానంగా ఉన్న సంఘాలు తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వర్సిటీ భూమి వర్సిటీకే ఉందని స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పాలనలో రైతుల కళ్లల్లో నీళ్లు

- ఇలాంటి దుస్థితి వస్తుందనుకోలేదు
- రజతోత్సవ సభపై వరంల్ నేతలో కేసిఆర్ చర్చ



**గజ్వేల్,ఏప్రిల్:** కాంగ్రెస్ పాలన అంటేనే వింతైన పాలన అని.. రాష్ట్రంలో మార్పు కోరుకున్న రైతుల కళ్లలో కన్నీళ్లే మిగిలాయని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని.. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజానీకానికి మనోధైర్యం ఇచ్చే విధంగా బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఉండాలని అన్నారు. వరంగల్ బహిరంగ సభ తర్వాత గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ కమిటీలు వేసి.. ఆ తర్వాత శిక్షణ తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు.
భారాస రజతోత్సవ సభ కోసం జనం

మిగతా 2లో

# మయన్మార్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలు

- 2,719 మంది మృత్యువాత.. 441 మంది గల్లంతు



**న్యూఢిల్లీ,ఏప్రిల్1:** మయన్మార్ భూకంప మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. శుక్రవారం భూకంపం సంభవించిన ప్రాంతంలో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరంగా సాగుతోంది. శిథిలాలను తొలగించినా కొద్ది మృతదేహాలు బయటపడుతున్నాయి. ఇప్పటివరకు 2,719 మంది మృతదేహాలను వెలికితీశారు. స్థానిక మీడియా తాజాగా ఈ విషయాన్ని వెల్లడించింది. మృతుల్లో 5 ఏళ్లలోపు చిన్నారులు 50 మంది ఉన్నారని తెలిపింది. మరో 4,521 మంది గాయపడ్డారని, ఇంకో 441 మంది ఆచూకీ లభ్యం కావాల్సి ఉందని పేర్కొంది. ఇప్పటికే సైనిక పాలన, అంతర్యుద్ధాలతో మగ్గిపోతున్న మయన్మార్‌పై గత శుక్రవానం సంభవించిన భూకంపం తీవ్ర ప్రభావాన్ని చూపించింది. భారీగా ప్రాణ, ఆస్తి నష్టానికి కారణమైంది. కొన్ని ప్రభావిత ప్రాంతాలకు సహాయక బృందాలు చేరుకోవడం కూడా కష్టంగా ఉంది. దాంతో శిథిలాల కింద చిక్కుకున్న

మిగతా 2లో

# జర్మన్ యువతిపై అత్యాచారం

- పోలీసుల అదుపులో నిందితుడు అస్లాం



**హైదరాబాద్,ఏప్రిల్1:** హైదరాబాద్ నగరంలోని మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జర్మన్ యువతిపై అత్యాచారయత్నం చేసిన అస్లాం అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. మార్చి మొదటి వారంలో హైదరాబాద్ వచ్చి, నగరాన్ని సందర్శిస్తున్న జర్మన్ యువతి, యువకుడు ఇద్దరూ స్నేహితుల వద్ద ఉండి అక్కడి ప్రదేశాలను చూస్తూ తిరుగుతున్నారు. అయితే.. సోమవారం మార్కెట్ చూసేందుకు జర్మన్ యువతి, యువకుడు బయటకు వచ్చారు. మీర్‌పేట్ సమీపంలో జర్మన్ యువతి, యువకుడిని అస్లాం, అతడి స్నేహితులు చూశారు. నగరాన్ని చూపిస్తానని నమ్మించి జర్మన్ యువతి, యువకుడిని కారులో ఎక్కించు కున్నారు. జర్మన్ యువతి, యువకుడిని సెల్ఫ్‌డ్రైవ్ కారులో పలు ప్రాంతాల్లో తిప్పిన అస్లాం... రాత్రి 7.30 గంటల ప్రాంతంలో ఎయిర్‌పోర్టు రోడ్డువైపు కారును మళ్లించాడు. ఈ క్రమంలోనే ఫొటోలు దిగేందుకు కారు నుంచి

మిగతా 2లో

# హెచ్‌సీయూ భూముల్లో కాంగ్రెస్ విధ్వంసం



- ఆభూములపై సుప్రీంకోర్టులో కేసులున్నాయి
- చదును పేరుతో కోర్టు ధిక్కారణ
- భూముల వేలం ప్రక్రియతో కాంగ్రెస్ అరాచకానికి పరాకాష్ట
- కేంద్రమంత్రి బండిసంజయ్ ఆగ్రహం

**హైదరాబాద్, ఏప్రిల్1:** కాంగ్రెస్ ప్రభుత్వం చెట్లను తొలగిస్తూ, మొక్కలను పీకేస్తూ పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతోందని కేంద్ర మంత్రి బండిసంజయ్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయాలనుకున్న 400 ఎకరాల భూమి అటవీ పరిధిలోనిదని, అటవీ లక్షణాలు కలిగిన ఏ భూమినైనా కేంద్ర ప్రభుత్వ ఆమోదం లేకుండా నరికివేయలేమని సుప్రీం కోర్టుతీర్పులున్నాయని ఆయన అన్నారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమికి సంబంధించి హైకోర్టులో కేసు నడుస్తోందని, వట ఫౌండేషన్ అనే ఎన్‌జీవో దాఖలు చేసిన కేసులో ఏప్రిల్ 7 నాటికి కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిందన్నారు. ఆ భూములను వేలం వేయడం కుదరదని.. ఈ విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం భూముల చదును పేరుతో కోర్టు

మిగతా 2లో

## పేదల ఇండ్ల కూల్చివేతకు వెళ్లిన బుల్డోజర్లు

2లో



- మళ్లీ హెచ్‌సీయూ భూముల స్వాధీనానికి..
- రేవంత్‌ది బుల్డోజర్ల పాలన అనటానికి ఇదే నిదర్శనం ఎందుకు కాంగ్రెస్‌కు పాలన అప్పగించామని అన్నివర్గాల మనోవేదన
- కాంగ్రెస్ పాలన తీరుపై కేటీఆర్ ఆగ్రహం



# అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

- పచ్చివడ్ల పంటను అమ్ముకోవద్దు
- తూకం, పేమెంట్‌లో ఎలాంటి మోసాలు లేకుండా చర్యలు
- వరి ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**సిద్దిపేట, ఏప్రిల్1 :** అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుదని, కాని కొందరు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లాలోని

మిగతా 2లో

# హెచ్‌సియూ భూ వివాదంపై ప్రభుత్వం దృష్టి

నిర్ణయించింది. ఈ భూములపై కాంగ్రెస్ సర్కార్ పోరాడింది. హైకోర్టులో కొట్లాడి కేసు గెలిచాం. దశాబ్ద కాలం పోరాడి ఆ భూములను కాపాడినం. వేల కోట్ల విలువైన భూములను ప్రజలకు దక్కేలా చేశాం. ప్రజల కలలను నిజం చేసేందుకు మేం పోరాటం చేస్తున్నాం. మా ఆలోచన అంతా సంపదను సృష్టించడంపైనే. రాజకీయ స్వార్థం కోసం కొన్ని పార్టీలు కుట్ర చేస్తున్నాయి అని భట్టి అన్నారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని న్యాయపరంగానే తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హెచ్ సీయూ విద్యార్థులు ఆందోళన పడొద్దు..పార్టీల ప్రలోభాలకు లోనవద్దని సూచించారు. కంచె గచ్చి బౌలి భూములపై బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. 400 ఎకరాలు20 ఏండ్లుగా న్యాయపోరాటంలో ఉందన్నారు. వర్శిటీ విద్యార్థులు, సిబ్బందికి తాము విజ్ఞప్తి చేస్తున్నామని చెప్పారు. హెచ్ సీయూ భూమిలో ఇంచు భూమిని కూడా ప్రభుత్వం తీసుకోలేదన్నారు. వారం రోజుల క్రితమే హెచ్ సీయూ వీసీ,సబ్ రిజిస్ట్రార్ తో తాము సంప్రదింపులు జరిపామన్నారు.

కొంత మంది వ్యక్తులు విద్యార్థులను రెచ్చగొడుతున్నారు. తప్పుడు ప్రచారాలను ప్రజలకు చేరవేస్తున్నారు. 2016లో సీనియర్ ఐఏఎస్ అధికారితో కమిటీని వేశారు. గందరగోళం సృష్టించేందుకు బీఆర్ఎస్,బీజేపీ కుట్ర చేస్తున్నాయి. జీవ వైవిధ్యానికి ఎలాంటి నష్టం కల్గించకుండా చూస్తాం. ప్రభుత్వ భూమిలో ఉన్న రాక్స్,లేక్ లను కాపాడుతాం. 2003లో ఆనాటి ప్రభుత్వం తప్పిదం చేసింది. 400 ఎకరాల ప్రభుత్వాన్ని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నాం. ప్రైవేట్ వ్యక్తి చేతిలో ఉన్న భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది అని శ్రీధర్ బాబు అన్నారు. వారం రోజుల క్రితం హెచ్‌సీయూ వీసీ, రిజిస్ట్రార్‌తో ప్రభుత్వ పరంగా మేం సంప్రదింపులు చేశాం. వారికి స్పష్టంగా చెప్పాం. చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించాలని భావించాం. వర్సిటీ భూమి వర్సిటీకే ఉండాలని వారికి తెలియజేశాం. 1500 పైచిలుకు ఎకరాల భూమి వారికి న్యాయపరంగా ఇచ్చేందుకు సిఫార్సులు చేశారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని మీరు మీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో చర్చించాలని సూచించాం. చట్టపరమైన అన్ని హక్కులు కల్పిస్తామని వారికి స్పష్టంగా చెప్పాం అన్నారు. గత రెండు రోజుల నుంచి కొన్ని మీడియా సంస్థలు, కొన్ని పార్టీలకు సంబంధించిన సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారు. ఈరోజు అక్కడ ఉన్న రాక్ ఫార్మేషన్స్, లేక్‌లు, ప్రసిద్ధి గాంచిన మష్రూమ్ రాక్స్, పికాక్ లేక్‌ను పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. హెచ్‌సీయూ పరిసరాల్లో జీవ వైవిధ్యాన్ని కాపాడతాం. అవన్నీ ప్రభుత్వ భూముల్లో ఉన్నప్పటికీ వాటిని పరిరక్షించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటు-ంది. 400 ఎకరాల ప్రభుత్వ భూమిని న్యాయపరంగానే తీసుకుంటు-న్నాం. హెచ్‌సీయూ విద్యార్థులు ఆందోళనకు గురికావొద్దు. పార్టీల ప్రలోభానికి లోనుకావొద్దని అని శ్రీధర్‌బాబు తెలిపారు.

# అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

హుస్నాబాద్ మండలం పోతారం (ఎస్)లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సేర్ప్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పొన్నం ప్రభాకర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లాలో మొదటి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పోతారంలో ప్రారంభించుకున్నామన్నారు.

పచ్చివడ్ల పేరుతో పంటల వద్ద అమ్ముకునే ప్రయత్నం చేయొద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. వడ్ల కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకొస్తే మద్దతు ధర వస్తుందని తెలిపారు. తూకంలో మోసం లేకుండా, డబ్బుల పేమెంట్ విషయంలో కూడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 'గతంలో ఓ ఆసామి మా గ్రామంలో ధాన్యం కొనుగోలు చేసుకుని పోయాడు డబ్బులు ఇవ్వలేదని నా దగ్గరికి వచ్చారు. అలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ప్రభుత్వమే మీ దగ్గర ధాన్యం కొనుగోలు చేస్తుంది ' అని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 8 వేల కొనుగోలు కేంద్రాలు ఈరోజు ప్రారంభం చేసుకుంటున్నామన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా పండించిన వరి ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రైతులకు సంబంధించి భవిష్యత్తులో ఇంకా అనేక ప్రయోజనాలు కలిగించేలా నిర్ణయం తీసుకుంటుందన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నామన్నారు.

అగ్రికల్చరల్ పనిముట్లు మండల సమైక్యాల ద్వారా ఇచ్చి రైతులకు ఉపయోగపడేలా చేస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్లు, సమైక్య సంఘాల ద్వారా 600 ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే గ్రామాల్లో జరుగుతుందని.. అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు వస్తామని తెలిపారు. ఫేస్ -1, ఫేస్ -2 కింద ఇల్లు మొత్తం లేనివారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే విధంగా గ్రామంలో నిర్ణయం తీసుకోవాలన్నారు. నేటినుంచి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు.

రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు, ఉద్యోగులకు, మహిళలకు సంక్షేమ పథకాలకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సంక్షేమ పథకాలు ముందుకు తీసుకుపోయేలా ప్రభుత్వాన్ని అక్కా చెల్లెళ్లు ఆశీర్వదించాలని కోరారు.

# పేదల ఇండ్ల కూల్చివేతకు వెళ్లిన బుల్డోజర్లు

**హైదరాబాద్, ఏప్రిల్1:** అప్పుడు మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లు కూల్చిన రేవంత్, ఇప్పుడు హెచ్‌సీయూ భూములపై పడ్డాడని ఆయన పాలనలో కేవలం బుల్డోజర్లు తప్ప ఏమి కనిపించడం లేదని మాజీమంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. రాష్ట్ర పరిస్థితి చూస్తుంటే అసలు కాంగ్రెస్‌కు ఎందుకు పాలన అప్పగించామంటూ అన్నివర్గాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని విమర్శించారు. తొలుత పర్యావరణ పరిరక్షణ పేరుతో చాలా మంది పేదల ఇండ్లను కూల్చివేశారని మండిపడ్డారు. ఆ తర్వాత అభివృద్ధి పేరుతో గిరిజన గ్రామాలను వెంబడించారని.. బంజరు భూములు, బల్లులు కూడా గుడ్లు పెట్టవు అన్నారని.. ఇప్పుడు మీరు జంతువుల గూళ్ళను వెంటాడి సామూహిక హత్యలు చేస్తారంటూ మండిపడ్డారు. విధ్వంసం మీ ఏకైక నినాదం! మీ ఖజానాను దాఖలు చేయడమే ఏకైక నినాదం.. నేను మిమ్మల్ని అడుగుతున్నాను రేవంత్ రెడ్డి.. మీ బుల్డోజర్లు వారాంతంలో, రాత్రిపూట ఎందుకు నిరంతరాయంగా పనిచేశాయి.. మీరు కోర్టుకు ఎందుకు భయపడుతున్నారు? మీరు ఏమి దాచారు? అంటూ తీవ్రస్థాయిలో స్పందించారు.

ఈ సందర్భంగా సోషల్ మీడియాలో హెచ్‌సీయూ భూముల్లో బుల్డోజర్లు చదును చేస్తుండడంతో అక్కడి అటవీ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో జింకలు అక్కడ ఏం జరుగుతుందో తెలియక ఆగమాగం అవుతున్నాయి. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియా వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. పెద్ద సంఖ్యలో అర్ధరాత్రి మోహరించిన బుల్డోజర్లతో నెమళ్లు అరుపులతో అటవీ ప్రాంతం దద్దరిల్లింది. ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. కంచె గౌచ్చిబౌలిలోని హెచ్‌సీయూ సమీపంలో ఉన్న 400 ఎకరాల భూమిని ఇటీవల కాంగ్రెస్ అమ్మేయాలని కాంగ్రెస్ సర్కారు నిర్ణయించింది. ఆ స్థలాన్ని చదును చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు.

ఈ క్రమంలోనే పెద్ద ఎత్తున బుల్డోజర్లను మోహరించారు. చదును చేయడాన్ని విద్యార్థులు అడ్డుకున్నారు. ఆ భూమి యూనివర్సిటీదేనని పేర్కొంటున్నారు. ప్రకృతి విధ్వంసాన్ని ఆపాలని.. అక్కడ ఉంటున్న జీవరాశిని కాపాడాలని విద్యార్థులతో పాటు పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

# వైద్యం వ్యాపారంగా మారింది

**- దాని పవిత్రతను కొనసాగించాలి**

**- ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్**

**విజయవాడ,ఏప్రిల్1:** గతంలో పోలిస్తే.. ఇప్పుడు వైద్యం వ్యాపారంగా మారిందని ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.. విజయవాడలో జరిగిన ఏపీ మెడికల్ కౌన్సిల్ లో నామినేటెడ్ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఆరుగురు సభ్యులను నామినేటెడ్ పోస్టుల్లో ఎన్నుకున్నాం.. వారందరికీ అభినందనలు తెలియ జేస్తున్నాను... మంచి అనుభవం కలిగిన డాక్టర్లను ప్రభుత్వం ఎన్నుకుందన్నారు.. తరతరాలుగా వైద్యుల్ని దేవుడు పోల్చేవారు.. ఇదివరకు పోలిస్తే ఇప్పుడు వైద్యం వ్యాపారంగా మారిందన్న ఆయన.. డాక్టర్లు రోగులను మానవత దృష్టితో చూడాలని సూచించారు.. వైద్యవృత్తి విలువలు పల్చబడ్డాయి.. అవసరం లేకుండానే ఎక్సరేలు, సిటీ- స్కానింగ్, ఎంఆర్ఐ స్కానింగ్ లు తీస్తున్నారు..

అలాగే నార్మల్ డెలివరీ చేయడం మానేశారు.. అవసరం లేకపోయినా ఆపరేషన్ చేస్తున్నారు.. ప్రభుత్వ డాక్టర్లు గానీ.. ప్రైవేట్ డాక్టర్లు గానీ నార్మల్ డెలివరీస్ చేస్తే బాగుంటుందన్నారు.. ప్రజలు కూడా రకరకాల టెస్టులు రాస్తేనే మాకు సరిగ్గా డాక్టర్లు చూశారని అపోహలో ఉన్నారని వ్యాఖ్యానించారు మంత్రి సత్యకుమార్.. అటు-వంటి వారికి అవగాహన కల్పించాలి.. వచ్చిన పేషెంట్ ను చిరునవ్వుతో డాక్టర్లు స్వాగతం పలకాలని సూచించారు.. డాక్టర్లు సర్టిఫికెట్లను ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ చేసుకోవాలి.. కొత్త కౌన్సిల్, ఏపీఎంసీ సర్టిఫికెట్స్ రెన్యువల్ మీద ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు.. ఫారెన్ రిటర్న్ మెడికల్ గ్రాడ్యుయేట్స్ ఎక్కువగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం లేదు.. నేషనల్ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఏపీఎంసీ సభ్యులుగా డాక్టర్ గోగినేని సుజాత, డాక్టర్ కె.వి.సుబ్బానాయుడు, డాక్టర్ డి.శ్రీహరిబాబు, డాక్టర్ స్వర్ణగీత, ఎస్.కేశవరావు బాబు, డాక్టర్ సి.మల్లీశ్వరి ప్రమాణస్వీకారం చేయగా వారికి అభినందనలు తెలిపారు..

రాష్ట్రంలో ఆరోగ్య సంరక్షణ సేవలను మెరుగుపరచడానికి, నైతిక ప్రమాణాలను కాపాడటానికి ప్రభుత్వం కట్టు-బడి ఉందని చెప్పడానికి నిపుణులైన వైద్యులను ఏపీఎంసీ సభ్యులుగా నియమించడమే నిదర్శనం. అందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలని, వైద్య రంగాన్ని ఆదర్శనీయంగా నిలపాలని కొత్తగా ప్రమాణస్వీకారం చేసిన సభ్యులను ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ కోరారు..

# నేడు వక్ఫ్ బిల్లుపై సమగ్ర చర్చ

**- బిఎసి సమావేశం నుంచి కాంగ్రెస్ వాకౌట్ - ఎంపిలకు విప్ జారీ చేసిన బిజెపి**

**న్యూఢిల్లీ,ఏప్రిల్1:** నేడు వక్ఫ్ బిల్లుపై సమగ్ర చర్చ జరుగనున్న నేపథ్యంలో నిర్వహించిన బిఎసి సమావేశం నుంచి కాంగ్రెస్ వాకౌట్ చేసింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా బావిస్తున్న వక్ఫ్ సవరణ బిల్లు బుధవారంనాడు పార్లమెంటు- ముందుకు రాబోతున్న తరుణంలో.. బిజెపి తన ఎంపిలకు విప్ జారీచేసింది. ఈ బిల్లుకు ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే ఉభయ సభల ఆమోదం లభించేలా చూసేందుకు అధికార పార్టీ పట్టుదలగా ఉంది. పలు కారణాలతో విపక్షాలు విభేదిస్తున్న క్రమంలో బిల్లును ఈనెల 2న లోక్‌సభలో ప్రవేశపెడుతున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. స్పీకర్ దీనిపై చర్చకు 8 గంటలు కేటాయించాలని నిర్ణయించారు. అనంతరం ఓటింగ్ ఉంటుంది. ఈ నేపథ్యంలో తమ ఎంపీలకు బీజేపీ మూడులైన్ల విప్ జారీ చేసింది. ఎంపీలంతా బుధవారంనాడు తప్పనిసరిగా సభకు హాజరుకావాలని, రోజంతా ఉండాలని, ప్రభుత్వ వైఖరికి బాసటగా నిలడాలని పార్టీ ఎంపీలను బీజేపీ కోరింది. కాగా, వక్ఫ్ బిల్లుపై చర్చా సమయం, పార్టీలకు సంఖ్యాబలం ఆధారంగా సమయం కేటాయింపుపై చర్చించేందుకు బీఏసీ సమావేశానికి బీజేపీ మంగళవారంనాడు పిలుపునిచ్చారు. బిల్లుపై చర్చకు 8 గంటలు కేటాయించాలని బీఏసీలో నిర్ణయించారు. అయితే 12 గంటల సేపు చర్చించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. దీనిపై తీవ్ర వాగ్వాదం చోటుచేసుకోవడంతో సమావేశం నుంచి విపక్షాలు వాకౌట్ చేశాయి. వక్ఫ్ సవరణ బిల్లు-2024ను బుధవారంనాడు ప్రశ్నోత్తరాల సమయం అనంతరం లోక్‌సభలో ప్రవేశపెడతారని, దీనిపై 8 గంటలసేపు చర్చ జరపాలని బీఏసీ సమావేశం నిర్ణయించిందని, అవసరాన్ని బట్టి సమయం పొడిగించే వీలుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. సభలో చర్చను తాము కోరుకుంటున్నామని, ప్రతి రాజకీయ పార్టీకి తమ అభిప్రాయాన్ని చెప్పే హక్కు ఉంటుందని, సవరణ బిల్లుపై ఏ పార్టీ ఎలాంటి వైఖరి తీసుకుందో ప్రజలు కూడా తెలుసుకోవాలని అనుకుంటారని చెప్పారు.

# కాకాణికి హైకోర్టులో చుక్కెదురు

**- మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమన్న హైకోర్టు**

**అమరావతి,ఏప్రిల్1 :** తెల్ల రాయి అక్రమ రవాణాకు సహకరిస్తున్నారని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిపై నమోదు చేసిన కేసులో తొందరపాటు చర్యలు చేపట్టకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని ఏపీ హైకోర్టు తేల్చి చెప్పింది.. ఈ కేసులో కాకాణి ఏ 4గా ఉన్నారు.. పోలీసులు రెండుసార్లు నోటీసులు ఇచ్చినా.. కాకాణి సహకరించటం లేదని ప్రభుత్వం.. హైకోర్టుకి తెలియజేసింది.. ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసు కూడా నమోదు చేసినట్టు- కోర్టులో మెమో ఫైల్ చేసింది.. అయితే, హైదరాబాద్ లో ఉన్న కారణంగా పోలీసు విచారణకు హాజరు కాలేకపోయారని కాకాణి తరపున న్యాయవాది కోర్టుకు తెలిపారు.. పూర్తి వివరాలు సమర్పించాలని పోలీసులను ఆదేశించిన న్యాయస్థానం.. తదుపరి విచారణ గురువారానికి వాయిదా వేసింది.. అయితే, పోలీసులు రెండో నోటీసులు జారీ చేసిన.. వరుసగా రెండో రోజూ కూడా పోలీసు విచారణకు దుమ్మా కొట్టిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి.. ముందస్తు బెయిల్ కోసం.. మరోవైపు.. కేసు క్వాష్ చేయాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. కాకాణిపై తొందరు పాటు- చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఆదేశాలు ఇవ్వలేమని హైకోర్టు పేర్కొంది.. పొదులుకూరు పోలీసులు నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్, క్వాష్ పిటిషన్లు దాఖలు చేయగా.. విచారణ జరిపి తొందరపాటు చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఆదేశాలు ఇవ్వలేమని స్పష్టం చేసిన న్యాయస్థానం.. వివరాలు సమర్పించాలని పోలీసులకి ఆదేశాలు జారీ చేస్తూ.. తదుపరి విచారణ ఎల్లుండికి వాయిదా వేసింది.

# పేదల ఆత్మగౌరవం పెంచేలా సన్నబియ్యం పంపిణీ

**- మోడీ ఫోటోలు పెట్టాలన్న బండి వ్యాఖ్యలకు కౌంటర్**

**- ఆదాయం సమకూరుస్తున్న సిఎంల ఫోటోలు చాలా పెట్టాలి**

**- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్య**

**నల్లగొండ,ఏప్రిల్1:** పేద ప్రజల ఆహార భద్రతను మెరుగుపరిచేందుకు సన్న బియ్యం పంపిణీ సాహసోపేత నిర్ణయమని తెలంగాణ మునిసిపల్ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లాలో మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ పథకం వల్ల పేదల ఆత్మగౌరవం పెరుగుతుందని పేర్కొన్నారు. పేదలకు మెరుగైన ఆహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరించిందని ఆయన వివరించారు. గత ప్రభుత్వాలు రేషన్ కార్డుల పంపిణీ విషయంలో పూర్తిగా విఫలమయ్యాయి. రేషన్ షాపులను నిర్వీర్యం చేయడంతోపాటు, పేదలకు నాణ్యమైన ఆహారం అందించడంలో విఫలమయ్యాయని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం తాజాగా తీసుకున్న ఈ నిర్ణయం పేదలకు లబ్ది చేకూర్చే గొప్ప అడుగు అని తెలిపారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నేత బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఫోటో రేషన్ బస్తాలపై ఉండాలన్న బండి సంజయ్ వ్యాఖ్యలపై స్పందించిన ఆయన, 'ఈ దేశానికి ఆదాయ వనరు రాష్ట్రాలే. రాష్ట్రాల ఆదాయమే కేంద్రానికి ఆదాయం. ఆర్థిక వ్యవస్థ రాష్ట్రాల పన్నుల మీద ఆధారపడి ఉందని స్పష్టం చేశారు. ఫోటోలు పెట్టాల్సి వస్తే, రాష్ట్ర ముఖ్యమంత్రుల ఫోటోలు చాలా చోట్ల పెట్టాల్సి ఉంటుందని కేంద్ర ప్రభుత్వం వైఖరిపై విమర్శలు గుప్పించారు. తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పని చేస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. సన్న బియ్యం పంపిణీని విజయవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పేదలకు నాణ్యమైన ఆహారం అందించడం, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. సామాన్య ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతి విషయంలో అంకితభావంతో పనిచేస్తోంది. పేదల హక్కులను కాపాడేందుకు, వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచేందుకు ప్రభుత్వ చర్యలు కొనసాగుతాయని మంత్రి హామీ ఇచ్చారు.

# లెక్కలు తీస్తే బొక్కలు విరుగుతాయ్

మాట్లాడలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో అక్కడ రోడ్లు వేశారని చెప్పుకొచ్చారు. మాజీ సీఎం కేసీఆర్ బినామీలకు భూములు ఇచ్చేపుడు వన్య ప్రాణులు కనపడలేదా అని నిలదీశారు. 534 ఎకరాలు ప్రభుత్వం తీసుకున్నందుకు గోపనపల్లిలో 397 ఎకరాల భూమిని యూనివర్సిటీకి కేటాయించారని తెలిపారు. విద్యార్థులను రెచ్చగొట్టి కేటీఆర్ రాజకీయ లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కోట్లాది రూపాయల భూములను కొల్లగొట్టింది బీఆర్ఎస్ నాయకులే అంటూ టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. క్యాబినెట్ విస్తరణపై అభిప్రాయాలు చెప్పామన్నారు. అధిష్ఠానం నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. తాముఇప్పటి వరకు ఎలాంటి తేదీలు చెప్పలేదని తెలిపారు. సాయంత్రం ఢిల్లీకి వెళ్తున్నామని.. బీసీ సంఘాల నిరసన కార్యక్రమంలో పాల్గొంటామని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# జర్మన్ యువతిపై అత్యాచారం

అస్లాం స్నేహితులు, జర్మన్ యువకుడు దిగారు. కారు యూటర్న్ చేసుకొద్దామని జర్మన్ యువతిని కారులో తీసుకెళ్లిన అస్లాం... కారును నిర్మానుష్య ప్రాంతంలోకి తీసుకెళ్లి యువతిపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. దీంతో నిందితుడి నుంచి తప్పించుకున్న బాధిత యువతి... తన స్నేహితుడితో కలిసి ఫహాడీషరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. జర్మన్ యువతి ఫిర్యాదు మేరకు అస్లాంను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు.

# కాంగ్రెస్ పాలనలో రైతుల కళ్లల్లో నీళ్లు

ఆతృతతో ఎదురుచూస్తున్నారని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. పార్టీ బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తారని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నేతలతో కేసీఆర్ మంగళవారం సమావేశమయ్యారు. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఎల్కతుర్తిలో బహిరంగ సభకు భూమిపూజ చేయనున్నట్లు కేసీఆర్ వెల్లడించారు. సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు- చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశర చేశారు. కాంగ్రెస్ పాలన వింతంగా ఉందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. మార్పు కోరుకున్న రైతుల కళ్లల్లో కన్నీళ్లే మిగిలాయన్నారు. రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా తాను ఊహించలేదని చెప్పారు. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# మయన్మార్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలు

వారిని బయటికి తీసుకురావడం ఆలస్యమవుతోంది. మాండలే వీధుల్లో మృతదేహాలు కుళ్లిపోతుండటంతో దుర్గంధం వెలువడుతోంది. మండుటెండలో ఉత్త చేతులతో, చిన్నచిన్న పారలతో శిథిలాలను తొలగిస్తూ ఎవరైనా ప్రాణాలతో ఉన్నారేమో తెలుసుకునేందుకు స్థానిక ప్రజలు ప్రయత్నిస్తు న్నారు. మాండలే ప్రాంతంలోనే ఓ ప్రీస్కూల్ కూలిపోవడంతో 50 మంది చిన్నారులు, ఇద్దరు టీ-చర్లు చనిపోయారని ఐరాస సిబ్బంది వెల్లడించారు.

వివిధ దేశాల నుంచి వస్తోన్న సహాయక బృందాలు భూకంప ప్రాంతాలకు వెళ్లేందుకు ఆయా చోట్ల ప్రభుత్వ, తిరుగుబాటు- దళాల మధ్య జరుగుతోన్న ఘర్షణలు అవరోధంగా మారాయి. ఈ పరిణామాల మధ్య మృతుల సంఖ్య ఎంతకు చేరుతుందోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రభావిత ప్రాంతాల్లో ఆహారం, నీరు, షెల్టర్ తక్షణమే అందాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని సహాయక చర్యల్లో పాల్గొంటు-న్న బృందాలు పిలుపునిస్తున్నాయి.

# హెచ్‌సీయూ భూముల్లో కాంగ్రెస్ విధ్వంసం

ధిక్కారణకు పాల్పడుతోందని బండి సంజయ్ విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మించి కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ప్రజా ప్రయోజనాలకు కాకుండా ప్రభుత్వ భూములను అడ్డగోలుగా విక్రయించడాన్ని రేవంత్ రెడ్డి గతంలో వ్యతిరేకించిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. కంచె గచ్చిబౌలి భూముల విక్రయం కాంగ్రెస్ అవకాశవాద రాజకీయాలకు పరాకాష్ట అని, తక్షణమే గచ్చిబౌలి భూముల అమ్మకంపై ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలే తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్దంగా ఉన్నారని బండి సంజయ్ కుమార్ అన్నారు. కాగా కంచె గచ్చిబౌలి భూములపై తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిల్‌ను న్యాయస్థానం స్వీకరించింది. బుధవారం విచారణ జరగనుంది. ఆ 400 ఎకరాలు హెచ్‌సీయూ భూమి అని, అటవీ భూమిలో వన్య మృగాలకు ఆవాసం ఉండదని తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆ భూములను డీఫారెస్టైజేషన్ చేసి అమ్మి రూ. వేల కోట్లు దండుకోవాలనుకోవడం దుర్మార్గమన్నారు. ఈ క్రమంలో వట ఫౌండేషన్ 400 ఎకరాల వివాదాస్పద భూముల వ్యవహారంపై ప్రజా ప్రయోజన వాజ్యం దాఖలు చేసింది. కంచె గచ్చిబౌలి భూములను జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని పిటిషన్‌లో కోరారు. అత్యవసరంగా పిటిషన్ స్వీకరించి విచారణ చేపట్టాలని వట ఫౌండేషన్ లాయర్ కోరారు. బుధవారం ఈ పిటిషన్‌ను విచారిస్తామని న్యాయస్థానం పేర్కొంది.

# భారత్, చీనీ భాయీభాయీ

**- జిన్‌పింగ్ ఆశాభావం**

**బీజింగ్,ఏప్రిల్1:** చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారత్, చీనీ భాయీభాయీ అన్న నినాదాన్ని తెరపైకి తెచ్చారు. ఇరుదేశాలు మరింత సన్నిహితంగా కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు. భారత్- చైనా దౌత్య సంబంధాలకు 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆయన పరస్పర స్నేహం కోసం చేయిచాచరు. ఈ మేరకు భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో పరస్పర అభినందన సందేశాలను ఇచ్చిపుచ్చుకున్నారు. ఇరుదేశాల మధ్య సంబంధాలు ఏనుగు- డ్రాగన్‌లా అభివృద్ధి చెందాలని అన్నారు. 2020లో తూర్పు లద్దాఖ్‌లో సైనికుల మధ్య తీవ్ర ఘర్షణతో ఇరు దేశాల మధ్య స్తంభించిన సంబంధాలను పునరుద్ధరించే ప్రయత్నాలు కొనసాగుతున్న తరుణంలో ఈ పరిణామం చోటు-చేసుకోవడం విశేషం.

పొరుగు దేశాలు శాంతియుతంగా ఉండేందుకు మార్గాలను అన్వేషించాలన్న జిన్‌పింగ్.. కీలకమైన అంతర్జాతీయ వ్యవహారాల్లో సంప్రదింపులు, సమన్వయాన్ని మరింతగా పెంచుకొనేందుకు, సరిహద్దు ప్రాంతాల్లో శాంతిని సంయుక్తంగా కాపాడేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మరోవైపు.. భారత్-చైనా మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి నేటికి 75 ఏళ్లు అని చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి గువో జియాకున్ అన్నారు. చైనా అధ్యక్షుడు, ప్రధాని.. భారత రాష్ట్రపతి, ప్రధానిలతో అభినందన సందేశాలు ఇచ్చిపుచ్చుకున్నట్లు- మీడియా సమావేశంలో వెల్లడించారు. రెండు దేశాలూ పురాతన నాగరికతలు కలిగి ఉన్నాయని, ప్రధానంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు అన్నారు. గ్లోబల్ సౌత్‌లో ముఖ్యమైన సభ్యులైన ఇరు దేశాలూ ఆధునికీకరణలో కీలక దశలో ఉన్నాయని పేర్కొన్నారు.

## పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం

**-రేషన్ కార్డు ఉన్న వారందరికీ సన్న బియ్యం పంపిణీ**


**-మాజీ సర్పంచ్ గుండ్లపల్లి సురేందర్ రెడ్డి**



**యాచారం సూర్య న్యూస్!( ఏప్రిల్ 01):.** కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్మాతకంగా చేపట్టిన తెలంగాణ రాష్ట్రంలో పేదలందరికీ కడుపు నింపేందుకు సన్న బియ్యం పంపిణీ చేయడాన్ని మాజీ సర్పంచ్ గుండ్లపల్లి సురేందర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. మంగళవారం మండల పరిధిలో గడ్డ మల్లయ్య గూడెంలో రేషన్ కార్డులు ఉన్నవారందరికీ సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ పథకాలు అమలు చేయడమే ముఖ్య ఉద్దేశమని కొనియాడారు. రేషన్ కార్డు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు చలమంద, మాజీ ఉపసర్పంచ్ యారా అశోక్, బీరప్ప, ఆర్ల జంగయ్య, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సన్న బియ్యం పేదలకు ఒక వరం

**ఎన్ ఎస్ యు ఐ మండల నాయకులు శ్రీకాంత్**



**యాచారం సూర్య న్యూస్ ( ఏప్రిల్ 01):.** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతోని సన్న బియ్యం పంపిణీ చేయడం శుభ పరిణామం అని ఎన్ ఎస్ యు ఐ మండల్ నాయకులు శ్రీకాంత్ అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశంలోని సన్న బియ్యం పంపిణీ చేయడం తొలి తెలంగాణ రాష్ట్రంలో చరిత్ర సృష్టించిందని అన్నారు. ఈ పథకం ద్వారా తెలంగాణలో రేషన్ కార్డులు ఉన్న లబ్ధిదారులందరికీ నెరవేర్చేందుకు ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పేదలందరికీ ఆహార భద్రత కల్పించడం లక్ష్యంగా ఈ ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దాదాపు 84 శాతం పేదలందరికీ ఉచితంగా సన్నబియ్యం అందించడం శుభ పరిణామమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో మహిళలు లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హెచ్ సి యూ భూముల వేలాన్ని ఆపాలి

**విద్యార్థులపై పోలీసులు దౌర్జన్యాన్ని ఖండిస్తున్నాం**

**చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ**

**జిల్లా కన్వీనర్ గోరెంకల నరసింహ్మా.**



**ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 01**హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని 400 ఎకరాల భూములను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వేలం వేయడాన్ని చేతి వృత్తిదారుల సమన్వయ రంగారెడ్డి జిల్లా కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తూ, ఖండిస్తుందని ఇబ్రహీంపట్నంలోని ప్రజా సంఘాల కార్యాలయం నుండి చేతి వృత్తిదారుల సమన్వయ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ గోరెంకల నర్సింహ్మా పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. భూముల వేలాన్ని అడ్డుకున్న విద్యార్థులపై పోలీసులు పాశవికంగా దౌర్జన్యం చేసి అరెస్టులు చేయడం హేయమైన చర్య అని మండి పడ్డారు. అరెస్టు చేసిన విద్యార్థులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను అమ్మడం ద్వారా ఆదాయం సమకూర్చుకోలని కాంగ్రెస్ ప్రభుత్వం యోచిస్తోందన్నారు. ప్రకృతి పర్యావరణాన్ని కాపాడల్సిన ప్రభుత్వమే ఇలా రియల్ ఎస్టేట్ వ్యాపారానికి ఒడిగడితే ప్రజల ఆస్తులకు రక్షణ ఎక్కడ ఉంటుందని విమర్శించారు. విద్యార్థులపై పోలీసులు దురుసుగా ప్రవర్తించడం ద్వారా ఎస్ఎఫ్ఐ నాయకుడు నవీన్ మరికొందరు విద్యార్థులకు బలమైన గాయాలయ్యాయని చెప్పారు. తక్షణమే హెచ్ సి యు భూముల వేలాన్ని ఆపాలని, అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థులను తక్షణమే విడుదల చేయాలని గోరెంకల నరసింహ్మా డిమాండ్ చేశారు.

## మట్టి ట్రాక్టర్లు పట్టివేత



**షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 1):**కేశంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని కాకునూరు గ్రామంలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో గ్రామంలో పోలీస్ పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న సమయంలో రెండు మట్టి ట్రాక్టర్లు మట్టి నీ తరలిస్తున్న ట్రాక్టర్లను చూసి వారిని విచారించగా వాళ్ల దగ్గర మట్టి తరలించడానికి ఎలాంటి అనుమతి పత్రాలు లేవని తెలియజేసినారు. కావున మట్టి తో ఉన్న రెండు ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కి తగు చర్య నిమిత్తం తీసుకొచ్చినాము విచారించి తగు చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిచడమే ప్రజా ప్రభుత్వం ఉదేశ్యం - ఎమ్మెల్యే**



**షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 1):**కేశంపేట మండల కేంద్రంలో మంగళవారం ఉదయం సన్నబియ్యం పంపిణీ పథకాన్ని షాద్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకంలో భాగంగా కేశంపేట్ మండల కేంద్రంలోని రేషన్ షాప్ వద్ద రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...దేశంలో ఎక్కడ లేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టడం గర్వించదగ్గ విషయం అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడం మా ప్రభుత్వ ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆజాం అలీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడా వీరేశం, బ్లాక్ అద్యక్షులు జగదీశ్వర్, మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ రెడ్డి, బీసా కరుణాకర్ రెడ్డి, సురేష్ రెడ్డి, పర్వతాలు, రామ్ రెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు రావుల పెంటయ్య , కోడూరు రాములు, పల్లె ఆనంద్, మరియు వ్యవసాయ కమిటీ డైరెక్టర్లు కర్ణాకర్ రెడ్డి , భాస్కర్ గౌడ్ ,ఎస్ సి సెల్ అధ్యక్షులు భాస్కర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు రూప్ల నాయక్ , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గిరి యాదవ్, తుమ్మల గోపాల్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ప్రకాశ్ గౌడ్, యువజన ఉపాధ్యక్షులు ఆవ రాఘవేందర్, మహిళా నాయకురాలు అనసూయమ్మ ముదిరాజ్, రేణుక, నర్సమ్మ, చెన్నమ్మ, ముత్యాలమ్మ, పాండు, నాగేష్, పవన్ కుమార్,శ్రీకాంత్ రెడ్డి, నరసింహ, ప్రకాశ్ చారి, వెంకటేష్, భీమయ్య, సురేష్,లింగం, మల్లేష్ గౌడ్, మల్లేష్, రాజేష్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

# హాలో విద్యార్థి చలో సెంట్రల్ యూనివర్సిటీ

**-హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థుల పైన, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అణచివేత దారుణం.**

**-రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ విద్యార్థుల పైన యూనివర్సిటీ భూముల పైన రాజకీయం.**

**-బిఆర్ఎస్వీ చింతపల్లి మండల అధ్యక్షులు ఆరెకంటి మురళి మాదిగ.**



**చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 01**హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థుల పైన, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అణచివేత దారుణం అని బిఆర్ఎస్వీ చింతపల్లి మండల అధ్యక్షులు ఆరెకంటి మురళి మాదిగ అన్నారు.మంగళవారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం ధర్నాకు వెళ్తున్న బిఆర్ఎస్వీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఆశువులు బాసిన అమరవీరుల త్యాగాల ఫలమే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అని ఆయన గుర్తు చేశారు.తొలి దశ తెలంగాణ ఉద్యమం తర్వాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కాలక్రమంలో అనేక పేరు ప్రఖ్యాతులు సాధించుకుందని, అక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్ప సేవలు చేస్తున్నారు.దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉన్నది. యూనివర్సిటీ విద్యార్థులు ఎలాంటి స్వార్థం లేకుండా సమాజ హితం కోసం చేస్తున్న గొప్ప పోరాటం ఇది అని ఆయన అన్నారు.హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం పడుతున్న ఆరాటం చాలా గొప్పది అని ఆయన అన్నారు.విద్యార్థుల్లో పోరాట స్ఫూర్తి తగ్గిందని అప్పుడప్పుడు బాధపడతాం కానీ ఇలాంటి సరైన సందర్భంలో యూనివర్సిటీ విద్యార్థులు చూపెడుతున్న తెగువ, వారి పోరాటం అని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ విద్యార్థుల పైన యూనివర్సిటీ భూముల పైన రాజకీయం దారుణం అని ఆయన అన్నారు.వందల బుల్డోజర్లను, హిటాచి యంత్రాలను పెట్టి అక్కడున్న చెట్లను, జంతువులను, చంపి మరీ వేగంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నది ఎందుకు ఇంత వేగంగా భూముల కబ్జాకు ఆరాటపడుతున్నదో చెప్పాలని అడిగారు.పశ్చిమ హైదరాబాద్కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మరియు దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే అని అన్నారు.పశ్చిమ హైదరాబాదులో భవిష్యత్తులో ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టం అయ్యే పరిస్థితి ఏర్పడుతున్నది. సెంట్రల్ యూనివర్సిటీ చుట్టూ ఉన్న హరితాన్ని అలాగే ఉంచితే భవిష్యత్తుకు కొంత భరోసా ఉంటుందని అన్నారు.ఒక ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ అనేది చేయకుండా ఏ విధంగా ఈ 400 ఎకరాలు అమ్ముతారు ఈ 400 ఎకరాలను అమ్మే ముందు జరిగే పర్యావరణ నష్టం ప్రభావం పైన అధ్యయనం చేశారా అని ఆయన ప్రశ్నించారు.2003లో ఐఎంజీ భారత్ అనే కంపెనీకి క్రీడా సదుపాయాల కోసం ఈ 400 ఎకరాలను కేటాయించింది. కేవలం స్టేడియాలు క్రీడా శిక్షణకు సంబంధించిన మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు గత ప్రభుత్వాలు భూములను ఆ సంస్థకు ఇచ్చింది అని గుర్తు చేశారు.కానీ ఈ ప్రభుత్వం అదే ప్రాంతంలో 400 ఎకరాలలో కోట్లాది చదరపు అడుగుల నిర్మాణాలు చేపట్టి కాంక్రీట్ జంగిల్గా మార్చే ప్రయత్నం చేస్తున్నది అని ఆయన అన్నారు.ఈ భూములపై మొన్నీమధ్యే 21 సంవత్సరాల తర్వాత కేసు తేలింది. కానీ ప్రభుత్వం మాత్రం వెంటనే ఆ భూములను అమ్మి రూ. 30 వేల కోట్ల రూపాయలను సేకరించాలని ప్రయత్నం చేస్తుంది అని ఆయన అన్నారు.రేవంత్ రెడ్డి ఆస్తులు అమ్మడం, అప్పులు తేవడం అనే ఎజెండా పైన ఉన్నాడు. ఫ్యూచర్ సిటీ 50 వేల ఎకరాలలో కడతామని చెప్పి ప్రచారం చేసుకుంటున్నారు.ఫార్మాసిటీ భూములతో పాటు మరో 30 వేల ఎకరాలు సేకరించి నూతన నగరం కడతామంటున్నారు.వైస్ ఛాన్సలర్ అనుమతులు లేకుండా పోలీసులు వెళ్తున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోకి వెళ్లే హక్కు పోలీసులకు ఉండదు కానీ విచ్చలవిడిగా పోలీసులను పంపించి విద్యార్థులను భయ భ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.ఆడ పిల్లలను కూడా ఇబ్బందులు పెడుతున్నారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మాజీ విద్యార్థులైన భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు లాంటి వాళ్ళు ఈ అంశంలో ఎందుకు మాట్లాడట్లేదు? వారికి పిల్లల తరఫున నిలబడేందుకు మనసు ఎందుకు రావడం లేదు? అని అన్నారు.అరెస్టు అయిన వారిలో బిఆర్ఎస్వీ మిడిదొడ్డి నరసింహ్మ , కానుగుల సురేష్ తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిచడమే ప్రజా ప్రభుత్వ ఉద్దేశం

**సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన కోడూరి రమేష్.**



**ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 01:** ఇబ్రహీంపట్నం మండల్ తులేకలన్( పెత్తుల్ల) గ్రామంలో మంగళవారం ఉదయం సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన ఇబ్రహీంపట్నం మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం తులేకలాన్(పెత్తుల్ల) గ్రామంలో రేషన్ షాప్ వద్ద రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం అందించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ను ఇబ్రహీంపట్నం మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ ప్రారంభించారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ కార్యక్రమాన్ని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టడం గర్వించదగ్గ విషయమన్నారు.పేద ప్రజలు గుండె చప్పుడు మన ప్రజా ప్రభుత్వం అన్నారు.ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిచడమే మన ప్రభుత్వ ఉద్దేశమన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ రేషన్ డీలర్ కోడూరి శ్రీశైలం, కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు దాచపల్లి సాయి, పెండ్లైలా గణేష్, కోడూరి మహేష్, గ్రామ పెద్దలు.గజ్జల సామెల్, చింతకింది రాజు, మహిళలు..యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం, ప్రజా సంక్షేమ పథకాల పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా బజారు నరసింహ్మా రెండవ వర్ధంతి

**అంధ విద్యార్థులకు పండ్ల పంపిణీ.**



**ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి, ఏప్రిల్ 1** ఇబ్రహీంపట్నం: ప్రముఖ సామాజిక సేవకుడు బజారు భిక్షపతి తండ్రి బజారు నరసింహ్మా రెండవ వర్ధంతిని పురస్కరించుకుని స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్లో అంధ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో భిక్షపతి మాట్లాడుతూ, తన తండ్రి నరసింహ్మా సేవాభావానికి ప్రతీకగా జీవితాంతం ప్రజలకు సహాయం చేసినట్లు గుర్తు చేసుకున్నారు. ఆయన మాకు ఎప్పుడూ సహాయ నిరతిగా ఉండమని నేర్పాడని అన్నారు. నేడు ఆయన జ్ఞాపకార్థం ఈ చిన్న సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ నిర్వాహకులు, స్థానిక ప్రముఖులు, సేవా సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. అంధ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు, వారి అవసరాలు తెలుసుకుని భవిష్యత్తులో మరిన్ని సహాయ చర్యలు చేపడతానని భిక్షపతి హామీ ఇచ్చారు. స్థానికులు భిక్షపతి ఈ సదుద్దేశ్య కార్యక్రమాన్ని అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.

# ఇకనుంచి పేదోడి కంచంలోకి సన్న బియ్యం




**హర్షం వ్యక్తం చేస్తున్న ఎలిమినేడు గ్రామ ప్రజలు.**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి.**

**ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 01:** ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామంలో మంగళవారం ఉదయం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం ఎలిమినేడు గ్రామంలో రేషన్ షాపు వద్ద రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం అందించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో మంకాల శేఖర్ రెడ్డి ప్రారంభించారు.

దేశంలో ఎక్కడా లేనివిధంగా ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సన్న బియ్యం ప్రారంభించడం గర్వించదగ్గ విషయం అన్నారు. పేదలందరూ తినే విధంగా సన్నబియ్యం అందరికి అందుబాటులోకి తెచ్చారని, పంపిణీ కోసం ప్రభుత్వం కిలోకు 40 వరకు ఖర్చు చేసిందని ధనవంతుడు తినే సన్నబియ్యం పేదలు కూడా తినే రోజులు వచ్చాయని అన్నారు. గతంలో 1రూ90 పైసలకే కిలో బియ్యం కోట్ల విజయభాస్కర్ రెడ్డి పంపిణీ చేశారని, ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో ఎన్టీఆర్ ప్రభుత్వం 2 రూపాయలకే కిలో బియ్యం ప్రారంభించిందన్నారు.

ఎలిమినేడు లో మంగళవారం ఉదయం నుంచి సన్న బియ్యం సంబరాల వాతావరణం నెలకొందని, రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల సన్నబియ్యం పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల యాదగిరి, కొట్టంల శ్రీశైలం, హనుమంతు, జంగయ్య, భాషా, గోపాల్ ,బీరప్ప, స్వామి, గణేష్, మహేందర్, కరుణాకర్, శ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ బోర్డు పరిరక్షణే మన ధ్యేయం

**-ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్ రెడ్డి.**





**దేవరకొండ, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 1** భవన నిర్మాణ కార్మిక సంఘం దేవరకొండ మండలం ఆరవ మహాసభ మండల కేంద్రంలోని పల్లా పర్వత రెడ్డి భవన్ లో మంగళవారం నిర్వహించారు. ఈ మహాసభలో ఏఐటీయూ జెండాను సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహ్మారెడ్డి ఎగురవేశారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన పల్లా నరసింహ్మారెడ్డి ఏఐటియుసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ సంక్షేమ బోర్డు పరిరక్షణ ధ్యేయంగా పనిచేయాలని నిర్మాణ రంగంలో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన రానున్న రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై మరిన్ని పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక చట్టాల హక్కులను కాలరాస్తూ పని గంటల విధానం పెంచుతూ కార్పొరేట్ శక్తుల కొమ్ముకాస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డులో సభ్యులుగా చేరడానికి ఈ ప్రభుత్వం అనేక ఆంక్షల పెడుతూ కాలయాపన చేస్తూ కార్మికుల ఇబ్బందులు గురిచేస్తుందని ఒక కార్మికుడు తాను సంక్షేమ బోర్డులో చేరాలని గాని రెన్యువల్ చేసుకోవాలన్న గాని నెలలు తరబడి ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితి ఉందని ఇలాంటి పరిస్థితుల నుంచి బయట పడాలంటే పోరాటాల శరణ్యం అని ఆయన పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా 10 లక్షలకు పెంచాలని సహజ మరణాన్ని ఐదు లక్షల వరకు పెంచాలని పెళ్లి కానుక 30 వేల నుండి 50 వేలకు పెంచాలని డెలివరీ కేసుని 50 వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఈ మహాసభకు గ్యార వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ్మా, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి దేవ సుదర్శన్ రెడ్డి, ఏఐటియుసి డివిజన్ కోశాధికారి జూలూరి వెంకటరాములు, మండల కార్యదర్శి అలమోని మల్లయ్య, కొమెరి సైదులు, ఎర్ర లక్ష్మీనారాయణ, పల్లె యాదయ్య, పవన్, మల్లయ్య, వెంకటయ్య, యాదయ్య, శీను తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఉచిత సన్న బియ్యం

# చరిత్రలో శాశ్వతంగా కాంగ్రెస్ పేరు ఉంటుంది



**షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 1):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు ఉచిత సన్న బియ్యం పథకం మంగళవారం ఆరు మండలాలలో ప్రారంభోత్సవ కార్యక్రమం జరిపించారు. లోయ ఫంక్షన్ హాల్ పక్కన గల రేషన్ షాప్ నెంబర్ 3 లో షాద్ నగర్ ఎమ్మెల్యే , రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ సన్న బియ్యం పథకం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి లబ్ధిదారులకు బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. షాద్ నగర్ నియోజకవర్గంలోని ఆరు మండలాలలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో శాశ్వతంగా పేరు నిలుస్తుందని అన్నారు. ప్రతి పేదవారు కడుపునిండా అన్నం తినాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ భూహత్తరమైన కార్యక్రమం దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మొదలు పెట్టారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలలో ఒకటి ఒకటిగా నెరవేస్తున్నామని గుర్తు చేశారు. పట్టణంలో అన్ని రేషన్ దుకాణాలలో ఉచిత సన్న బియ్యం కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య , విశ్వం, మాజీ కౌన్సిలర్ సర్వర్ పాషా, తిరుపతి రెడ్డి, డి. మనీష్ ,జాంగిర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



చండూర్ ఏప్రిల్ 1(సూర్య టుడే): మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో కావలి కల్పన హస్బెండ్ చిరంజీవికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొరిమి ఓంకారం .ఈ కార్యక్రమంలో గంట తులసయ్య, బుషిపాక శంకర్, మీరుగు యాదయ్య, కావాలి నాగేంద్రబాబు, పగడాల నాగరాజు, కారింగ్ నాగేష్, కావలి పరమేష్, బండమీది నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరప్రదేశ్ వలస కూలి ఉరేసుకొని మృతి

**షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్1) :** కేశంపేట్ మండలంలో వేముల నర్వ గ్రామంలో పవన్ కుమార్ మామిడి తోటలో పనిచేస్తున్న రాదేశ్యాం (వయసు 32) ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నుండి గత తొమ్మిది నెలల నుండి వేముల నర్వ శివారులోని పవన్ కుమార్ మామిడి తోటలో లేబర్ పని చేస్తూ భార్య తో కూలిపని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత కొంతకాలం నుండి సంసారం విషయంలో పట్టించుకోకుండా ఎప్పుడు మద్యానికి బానిసై ఇబ్బంది పెట్టేవాడు ఎందుకిలా తాగుతున్నావు కూలీ డబ్బులు అన్ని మద్యం తాగటానికి పెడితే సంసారం ఎలా గడుస్తుంది అని ప్రశ్నించగా నా ఇష్టం నేను ఇలా నే తాగుతానని గొడవ పడేవాడు. పిల్లలు ఉన్నారు ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నాయి అంటూ సర్ది చెప్పే ప్రయత్నం చేసిన వినేవాడు కాదు అదే క్రమంలో 31- 3-2025 నాడు రాత్రి బాగా మద్యం తాగి రావడంతో మళ్ళీ సంసారం విషయంలో భార్యతో గొడవ పడి రాత్రి అందాజా 11 గంటలప్పుడు ఇంట్లో నుండి బయటకు వెళ్లి మామిడి తోటలో చెట్టుకు చీరతో ఉరి వేసుకొని చనిపోయినాడు తాగిన మైకంలో జీవితం పై విరక్తితో మనస్థాపం చెంది ఉరేసుకుని చనిపోయాడు అని భార్య సాలుదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు కేశంపేట పోలీసు లు తెలిపారు.

## వెస్ట్ బెంగాల్ కూలి ఆచూకీ కోసం పోలీసు లకు ఫిర్యాదు

**షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 1):** కేశంపేట్ మండల పరిధిలోని నిడుద వెళ్లి గ్రామంలో పౌల్ట్రీ ఫామ్ లో పనిచేస్తున్న వెస్ట్ బెంగాల్ కు చెందిన రాజేష్ షియులీ, తండ్రి గోవిందాషియులి (27) తేదీ 22- 3 -2025 ఉదయం అందాజా11: 30 నిమిషాలకు నేను పౌల్ట్రీ ఫామ్ లో పనిచేస్తున్న సమయంలో బ్యాగు తీసుకొని బయటకు వెళ్ళినాడు మా తమ్మునికి కొంత మతిస్థిమితం సరిగా లేదు గతంలో ప్రేమ వ్యవహారంలో ఫెయిల్ అయినందున ఎప్పుడూ ఒంటరిగా ఉండేవాడు ఈ రోజు సాయంత్రం వరకు ఇంటికి రాలేదు తెలిసిన వ్యక్తులకు ఫోన్ చేసి అడిగిన అతని ఆచూకీ తెలియలేదు మా బంధువుల మరియు తెలిసిన వారి గ్రామాలలో ఆచూకీ కోసం వెతకగా ఆచూకీ తెలియలేదు. అతని దగ్గర ఫోన్ కూడా లేదు మా తమ్ముడు తెల్లగా కోల మొహం కలిగి ఉంటాడు తాను వెళ్లేటప్పుడు బ్లూ కలర్ షర్టు ధరించి ఉన్నాడు కావున మా తమ్ముని ఆచూకీ తెలుసుకొని న్యాయం చేయగలరని వెస్ట్ బెంగాల్ కు చెందిన రాజు షియులి ఫిర్యాదు మేరకు కేశంపేట్ పోలీసులు విచారిస్తున్నట్లు తెలిపారు.

### రాజీవ్ యువవికాస పథకానికి ఈ నెల 14 వరకు గడువు పెంపు

### అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోండి.

**చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 1** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం 15 మార్చి 2025 నుంచి ప్రారంభించారు. రాజీవ్ యువ వికాసం 2025 సంవత్సరం కొరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఇబిసి, ఇడబ్ల్యూఎస్ కేటగిరీలకు చెందిన యువతీ యువకులు సంవత్సరానికి 1.50 లక్షల ఆదాయం లోపు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చున చింతపల్లి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిని సుజాత తెలిపారు. రేషన్ కార్డు ఉన్నవారు ఆదాయం సర్టిఫికెట్ సమర్పించవలసిన అవసరం లేదని, రేషన్ కార్డు లేని వారు మాత్రం ఆదాయం సర్టిఫికెట్ సమర్పించవలెనన్నారు. దరఖాస్తుదారులు వ్యవసాయేతర పథకములకు 21 సంవత్సరం నుండి 55 సంవత్సరముల లోపు వయస్సు ఉండవలెను. వ్యవసాయ సంబంధిత పథకములకు 21 సంవత్సరం నుండి 60 సంవత్సరముల వయస్సు ఉండవలెను.

1. రూ. 50 వేల లోపు రుణం - 100 శాతం రాయితీ
2. రూ. 1 లక్ష లోపు రుణం - 90 శాతం రాయితీ 10% బ్యాంకు రుణం
3. రూ. 1 లక్ష నుండి 2 లక్షల లోపు రుణం - 80 శాతం రాయితీ 20% బ్యాంకు రుణం
4. రూ. 2 లక్షల నుండి 4 లక్షల రుణం - 70 శాతం రాయితీ 30% బ్యాంకు రుణం

దరఖాస్తు ఓబి ఎంఎంఎస్ (ఆన్లైన్ బెన్ ఫిషరీ మేనేజ్మెంట్ ఎండ్ మానిటరింగ్ సిస్టం)
వెబ్ పోర్టల్ ద్వారా అప్లై చేసుకోవలన్నారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు వారి ఆన్లైన్ దరఖాస్తును డాక్యుమెంట్లతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ప్రజాపాలన హెల్ప్ డెస్క్/సేవా కేంద్రములో సమర్పించవలెనన్నారు. కొత్తగా దరఖాస్తు చేయదలుచుకున్న వారు ఎంపీడీవో కార్యాలయంలోని ప్రజాపాలన సేవ కేంద్రం యందు పైన తెలిపిన డాక్యుమెంట్లు తెచ్చుకుని దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు.
ఆన్లైన్ లో దరఖాస్తులు సమర్పించుటకు చివరి తేది 14.04.2025.
దరఖాస్తు చేసుకోవడానికి కావలసిన డాక్యుమెంట్లు ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయం సర్టిఫికేట్, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జారీ చేసిన కులం సర్టిఫికేట్, ట్రాన్స్పోర్టేషన్ కొరకు పర్మినెంట్ డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకముల కొరకు పట్టాదార్ పాస్ పుస్తకం, వికలాంగుల కొరకు సదరన్ సర్టిఫికెట్, పాస్ ఫోటి సైజు ఫోటోలు వెంట ఉంచుకోవాలని మండల అభివృద్ధి అధికారిని సుజాత ఒక ప్రకటనలో తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి - బీజేపీ నాయకులు



**చండూర్ ఏప్రిల్ 1 (సూర్య టుడే):** మంగళవారం రోజు మునుగోడు నియోజకవర్గం చండూర్ మున్సిపాలిటీ లోని 9వ వార్డు ఎమ్మార్వో ఆఫీసు దగ్గర కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో అధికారం కోసం చేయూత పథకము ద్వారా పెన్షన్ ప్రతి నెలకు రూ.ఎ 2000 నుండి రూ.ఎ4000 ఇస్తామని, మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి గృహిణికి ప్రతి నెల రూ.ఎ2500/- అందజేస్తామని ప్రజలకు శాసనసభ ఎన్నికల ముందు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని భారతీయ జనతా పార్టీ చండూరు మున్సిపాలిటీ తరుపున ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్న నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### సీసీ రోడ్ పనులను ప్రారంభించిన - అనంత చంద్రశేఖర్ గౌడ్



**చండూర్ ఏప్రిల్ 1 (సూర్య టుడే):** చండూర్ మున్సిపాలిటీ లోని 4వ వార్డు జంగాల కాలనిలో సీసీ రోడ్ పనులను ప్రారంభించిన చండూర్ టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అనంత చంద్రశేఖర్ గౌడ్ కార్యక్రమం లో పాల్గొన్న చండూర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్ అంగడిపేట మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేశం మాజీ కౌన్సిలర్ మంచుకొండ సంజయ్ కాంగ్రెస్ నాయకులు గండూరి జనార్ధన్ కాలనీ వాసులు పర్వతం బాలకృష్ణ పర్వతం నర్సిహ్మా పర్వతం శ్రీను పాల్గొన్నారు.

## ఎడిటోరియల్

# మరింత వేగంగా మహోన్నత 'దానం'

అన్ని దానాల కన్నా అవయవదానం ఎంతో మహోన్నతమైనది. గుండె, కాలేయం, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు వంటి కీలకమైన అవయవాలను కోల్పోయి చావుబతుకుల్లో కొట్టుమిట్టాడుతున్న అభాగ్యులకు అవయవ దానం జరిగితే వారికి పునర్జన్మ లభించినట్టే. అవయవ మార్పిడికి సంబంధించి 1994 నాటి చట్టానికి సవరణలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం 2014 లో తీసుకొచ్చిన టిహెచ్ఒటిఎ తోటా ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆఫ్ హ్యూమన్ ఆర్గన్స్ అండ్ టిష్యూస్ యాక్ట్) చట్టాన్ని అమలు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు గత సోమవారం శాసనసభలో ఆమోదించడం గొప్ప విశేషం.దీని వల్ల అవయవ దానాలు, మార్పిడులు ఎలాంటి అడ్డంకులు లేక వేగంగా ముందుకు సాగడానికి మార్గం ఏర్పడింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నిర్వహిస్తున్న ఈ జీవన్‌దాన్ కార్యక్రమం ఇప్పుడు విస్తరణకు నోచుకుంటోంది. అయితే ఈ పేరు కొనసాగుతుందో లేక మారుతుందో చెప్పలేం కానీ ఇది స్టేట్ ఆర్గన్ అండ్ టిష్యూ ట్రాన్స్‌ప్లాంట్ ఆర్గనైజేషన్ (ఎస్ఒటిఒ సోటో) గా రూపాంతరం చెందుతుంది. ఆయా రాష్ట్రాల పరిధిలో నేషనల్ ఆర్గన్ ట్రాన్స్‌ప్లాంట్ ప్రోగ్రామ్ విధానాల కింద అవయవ దాతలు, గ్రహీతల వివరాలతో రిజిస్ట్రీ నిర్వహిస్తారు. కావలసిన వారికి అవయవాల కేటాయింపు, తదితర విధులను పక్కాగా అమలు చేస్తారు. ఈ సోటో కీలక బాధ్యతలు దాతలు, గ్రహీతల రికార్డులను పక్కాగా నిర్వహించడమే కాదు అవయవ మార్పిడి సక్రమంగా జరిగేలా అజమాయిషీ చేస్తారు. దీనికి తగ్గట్టు రాష్ట్రంలో అవయవ మార్పిడి కేంద్రాలని నిర్వహిస్తారు. బ్రెయిన్ డెడ్ రోగుల విషయంలో సంబంధిత కుటుంబ సభ్యులను ఒప్పించి, అవయవ దానం ప్రోత్సహిస్తారు. కావలసిన అవయవాలను సేకరించే బాధ్యత తీసుకుంటారు. అలాగే అవయవ దాతలు, గ్రహీతల మధ్య అనుసంధానం బలోపేతం చేస్తారు. ఇప్పుడు రాష్ట్రం లో అవయవ సేకరణ కేంద్రాలు ఎక్కువగా ఏర్పాటవుతాయి. ఇంటెన్సివ్ కేర్ యూనిట్ సౌకర్యం ఉన్న ప్రైవేట్, జిల్లా ఆస్పత్రులు అవయవాలను సేకరించి భద్రపర్చవచ్చు. 'తోటా' వల్ల ఇది వరకు ఉండే నిబంధనలు కొన్ని సరళీకృతం అయ్యాయి.బ్రెయిన్ డెడ్ అయిన లేదా మరణించిన వారి నుంచి అవయవాలను సేకరించి, మార్పిడి చేసేందుకు వీలుగా నిబంధనల్లో మార్పులు జరిగాయి. ఒక కుటుంబంలోని సభ్యులు ఎవరైనా అవయవ దానం చేయడానికి తోటా అనుమతిస్తుంది. కొన్ని రకాల జన్యుపరమైన సమస్యల వల్ల పిల్లలకు కాలేయ మార్పిడి చేయాల్సి వచ్చినప్పుడు వారి తాతలు, అమ్మమ్మలు సులువుగా కాలేయ దానం చేయవచ్చు. 1995 నాటి నిబంధనల ప్రకారం బ్రెయిన్‌డెడ్‌ను ప్రకటించే అధికారం న్యూరోసర్జన్లు, న్యూరోఫిజీషియన్లకు మాత్రమే ఉండేది. ఇప్పుడు కొత్త నిబంధనల ప్రకారం ఫిజీషియన్, సర్జన్, ఇంటెన్సివిస్ట్, అనస్థీషియన్ కూడా బ్రెయిన్ డెడ్‌ను ప్రకటించడానికి అర్హులు. అలాగే అవయవాలను అక్రమ రవాణా లేదా అక్రమ మార్పిడి చేస్తే రూ. 5 వేలు వరకు జరిమానా, మూడేళ్ల వరకు జైలుశిక్ష విధించేవారు.ఇప్పుడు కొత్త నిబంధనల ప్రకారం జరిమానా రూ. కోటి వరకు, జైలుశిక్ష పదేళ్ల వరకు పెంచారు. గతంలో అవయవ దానం అంటే చనిపోయిన వారి కళ్లు దానం చేయడం మాత్రమే అనుకునేవారు. కానీ పదేళ్లలో ప్రజల్లో అవగాహన పెరగడంతో కళ్లతోపాటు ఇతర అవయవ దానాలు కూడా పెరిగాయి. 2020 నుంచి అవయవ దానం చేసిన వారిని పరిశీలిస్తే 41 ఏళ్ల నుంచి 60 ఏళ్ల లోపు వారే ఎక్కువగా ఉన్నారు.గత ఐదేళ్లలో 41 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల లోపు వారు 187 మంది అవయవ దానం చేశారు. 51 నుంచి 60 ఏళ్ల లోపు వారు 190 మంది, 61 నుంచి 70 ఏళ్ల వయసు వారు 88 మంది ఉన్నారు. అవయవ దానం చేసిన యువకుల్లో 21 నుంచి 30 ఏళ్ల లోపు వారు 149 మంది, 31 నుంచి 40 ఏళ్లలోపు వారు 140 మంది ఉన్నారు.

1 నుంచి 10 ఏళ్ల లోపు వారు ఆరుగురు, 11 నుంచి 20 ఏళ్ల లోపు వారు 64 మంది ఉన్నారు. 71 నుంచి 78 ఏళ్ల లోపు వారు 36 మంది ఉంటే, 81 ఏళ్లు పైబడినవారు 2020 లో ఇద్దరు, 2023లో ఒక్కరు తమ అవయవాలను దానం చేశారు. 2020 నుంచి అవయవ దానం చేసిన 863 మందిలో మహిళలు 672 మంది కాగా, పురుషులు కేవలం 191 మంది మాత్రమే ఉండడం గమనార్హం. దేశం మొత్తం మీద అవయవ మార్పిడిలో తమిళనాడు మొదటి స్థానంలో ఉంది.తమిళనాడులో మిలియన్ జనాభాకు 1.9% వంతున అవయవ మార్పిడి ఉంటోంది. ఇది జాతీయ సగటు 0.65 శాతం కన్నా ఎక్కువ. తెలంగాణలో కూడా దీనిపై చైతన్యం పెరిగింది. ఏటా 700 సగటుతో అవయవ మార్పిడి కేసులు నమోదవుతున్నాయి. గత పదేళ్లలో రాష్ట్రంలో అవయవ దానం చేసిన వారి సంఖ్య 1594 వరకు ఉంది.అవయవ మార్పిడి ద్వారా గత పన్నెండేళ్లలో 6 వేల మంది పునర్జన్మ పొందారు. ఈ ఆరు వేల మందిలో అత్యధికంగా 2394 మందికి కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు జరగ్గా, 1462 మందికి కాలేయం (లివర్) మార్పిడి శస్త్ర చికిత్సలు జరిగాయి. 2013 నుంచి రాష్ట్రంలో గుండె మార్పిడి శస్త్ర చికిత్సలు కూడా జరుగుతున్నాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు 218 మందికి గుండె మార్పిడి శస్త్ర చికిత్సలు జరగ్గా, 2017, 2022లో వరుసగా, 32, 31 వంతున గుండె మార్పిడి శస్త్ర చికిత్సలు జరిగాయి. ఇంకా అవయవ మార్పిడి కోసం రాష్ట్ర ప్రభుత్వ జీవన్‌దాన్ కార్యక్రమం కింద 3823 మంది నమోదు చేసుకున్నారు.

# పర్యావరణం వనంలో అసోందే అగ్రస్థానం



అటవీ భూమి విషయంలో 1996 డిసెంబర్‌లో టిఎన్ గోదావర్మన్ తిరుముల్పాడ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు మైలురాయి. తీర్పు అటవీ భూమికి సంబంధించి నిఘంటువు అర్థాన్ని పునర్నిర్వచించినప్పటికీ, తర్వాత అధికారం లోకి వచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్యంగా కేంద్రం, రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వాలు సుప్రీం కోర్టు ఆదేశాలను నీర్చుగార్చడానికి ప్రయత్ని స్తున్నాయి. అటవీ నిర్మూలన లో అసోం అగ్రస్థానంలో ఉంది. 2023 ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్ ప్రకారం అసోంలో ప్రస్తుతం అటవీ విస్తీర్ణం 19,699.73 చదరపు కిలోమీటర్లుగా ఉంది. కానీ 2021-2023 మధ్య 86.66 చదరపు కిలోమీటర్ల అడవి అంతరించిపోయింది.సోంలోని 2,13,253.91 హెక్టార్ల అటవీ భూమి ఆక్రమణకు గురైందని నివేదిక వెల్లడించింది. భారత దేశంలో అత్యధికంగా, మహారాష్ట్రలో 57,554.87 హెక్టార్లు, అరుణాచల్‌ప్రదేశ్‌లో 53,499.96 హెక్టార్ల అటవీ భూమి ఆక్రమణకు గురైంది. ఇదిలా ఉండగా, లక్షద్వీప్, పుదుచ్చేరిలో ఆక్రమణకు గురైన భూమి సున్నా హెక్టార్లు. జస్టిస్ ప్రకాశ్ శ్రీవాస్తవ ఆధ్వర్యంలోని ధర్మాసనం, నిపుణుడు అఫ్రోజ్ అహ్మద్ అసోం అటవీ సంరక్షణ, పరిరక్షణ చట్టాలను ఉల్లంఘించిందని పేర్కొన్నారు. ఇది ఈశాన్య ప్రాంతం అంతటా వాతావరణ మార్పు ప్రభావాలను మరింత తీవ్రతరం చేసింది.మూడు కీలక రిజర్వు ఫారెస్ట్‌ల ఆక్రమణల వివరాలను సమర్పించ వలసిందిగా కోరినా అటవీ శాఖ, పర్యావరణ పరిరక్షణ, పర్యావరణ మార్పుల మంత్రిత్వశాఖ, అసోం ప్రభుత్వం నివేదిక సమర్పించడంలో వైఫల్యం చెందడం పట్ల నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. చార్దువార్ రిజర్వ్ ఫారెస్ట్, బలిపార రిజర్వ్ ఫారెస్ట్, సోనై రూపాయ్ వన్యప్రాణుల అభయారణ్యంతో కూడిన మూడు అడవుల భూమి ఆక్రమణ అంశం ఒక సంవత్సరంగా దర్యాప్తులో ఉంది. 2024 ఆగస్టులో ఈ వివాదంపై నివేదిక సమర్పించవలసిందిగా అటవీ, పర్యావరణ పరిరక్షణ, పర్యావరణ మార్పుల మంత్రిత్వశాఖ, అసోం చీఫ్ సెక్రటరీ జాతీయ గ్రీన్ ట్రిబ్యూనల్ ఆదేశాలను పట్టించుకోలేదు.

ఈ విషయంలో మీడియాలో వచ్చిన కథనాల ప్రాతిపదికగా 2004 జనవరిలో సుమోటోగా కేసు నమోదు చేసి, 44 హెక్టార్ల అటవీ రక్షణ జోన్ భూమిని పోలీసు కమాండో బెటాలియన్‌కు కేటాయించి అంశంపై వివరణ ఇవ్వాల్సిందిగా అసోం మంత్రిత్వశాఖ, హైలకండి జిల్లా మెజిస్ట్రేట్, అటవీ శాఖ, పర్యావరణ పరిరక్షణ మార్పు మంత్రిత్వ శాఖలకు నోటీసులు జారీ చేసింది.ఇదే సమయంలో గౌహతి సమీపంలోని గర్భాంగా వన్యప్రాణుల పరిరక్షణ కేంద్రానికి సంబంధించిన ప్రాథమిక నోటిఫికేషన్‌ను ఏమాత్రం చట్టపరమైన ప్రక్రియ ను అనుసరించకుండానే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల పర్యావరణ కార్యకర్తలు తీవ్రంగా విమర్శించారు. అసోం పర్యావరణ, అటవీశాఖ వెబ్ సైట్ ప్రకారం, ప్రభుత్వం 2022 మార్చి 28న రాణి, గర్భాంగా రిజర్వు అడవులలో దాదాపు 73 చదరపు మైళ్లను గర్భాంగా వన్యప్రాణుల అభయారణ్యంగా పేర్కొంటూ ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది. అటవీ చట్టం ప్రకారం నోటిఫికేషన్ జారీ చేయబడిన తర్వాత, ఆ జోన్ రక్షిత ప్రాంతం హోదాను పొందుతుందని గమనించాలి.

ప్రభుత్వం ఏదైనా అటవీ భూమి హోదానుమార్చాలన్నా జాతీయ వన్యప్రాణుల బోర్డు, సుప్రీం కోర్టు ఆమోదం పొందవలసి ఉంటుంది. ఆ తర్వాతే నిర్ణయం తీసుకోవాలి. అత్యధికంగా ఖడ్గ మృగాలు, అరుదైన అంతరించిపోతున్న పక్షులకు నెలవైన పొబిటియోరా వన్యప్రాణుల అభయారణ్యంను డీ నోటిఫై చేయాలని అంతకుముందు అసోం ప్రభుత్వం నిర్ణయించింది. తప్పనిసరిగా పాటించవలసిన ప్రక్రియను చేపట్టకుండానే, పొబిటి యోరా వన్యప్రాణుల అభయారణ్యాన్ని డీ నోటిఫై చేయాలన్న అసోం ప్రభుత్వం నిర్ణయాన్ని సుప్రీం కోర్టు తీవ్రంగా విమర్శించింది. డీనోటిఫికేషన్ వల్ల అసోంలో వన్యప్రాణులు తీవ్రంగా నష్టపోయాయి. ఏనుగులు ఆహారం కోసం గ్రామాలలోకి, జనారణ్యంలోకి ప్రవేశించాయి. ఈ విధంగా ఏనుగులు గ్రామాలలో ప్రవేశించడం వల్ల జరిగిన ఘర్షణల్లో 2019 - 2020, 2023 -24 మధ్య 383 మంది మనుషులు, 91 ఏనుగులు చనిపోయాయని అధికార నివేదికలు చెబుతున్నాయి. ఇదే ధోరణి కొనసాగితే అసోంలో తీవ్రంగా జీవవైవిధ్యం నష్టమవుతుందని, పర్యావరణలో అస్థిరత ఏర్పడుతుందని, మనుషులకు వన్యప్రాణులకు మధ్య ఘర్షణలు మరీ పెచ్చుపెరుగుతాయని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారు.

అటవీ కొండలలో గ్రానేట్ మైనింగ్ హతీ ఉల్తా పహార్ అం ఏనుగులు ఎక్కే గొండ అని అర్థం. అసోంలోని మోరిగావ్ జిల్లాలోని మయోంగ్ ప్రాంతంలోని ప్రజలు కొండను గ్రానైట్ తవ్వకాల కోసం లీజుకు ఇవ్వాలన్న రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం హతీ ఉతా పహార్ కొండ ప్రాంతంలో గ్రానైట్ తవ్వకాల కోసం బిడ్లను ఆహ్వానించడంలో చూపిన తొందరపాటు, స్థానిక ప్రజల అభిప్రాయాలను తీసుకోకపోవడం, గ్రామస్థులను విశ్వాసంలోకి తీసుకోకుండా పర్యావరణానికి హాని కలిగించే ఈ ప్రాజెక్టును రహస్యంగా అమలు చేయడానికి యత్నిస్తున్న తీరు తీవ్రంగా కలవరం కలిగిస్తూ, పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది. ప్రపంచంలో అడవులకు సంబంధించి పర్యవేక్షించే ఓపెన్ సోర్స్ వెబ్ గ్లోబల్ ఫారెస్ట్ వాచ్ సమర్పించిన నివేదిక, ఈశాన్య భారతంలో 2001-23 సంవత్సరాల మధ్య నష్టమైన అడవులు వివరాలు దగ్గరగా ఉన్నాయి. దేశంలో దాదాపు 75 శాతం చెట్లు ఈ కాలంలో ధ్వంసమైపోయాయి. ఈ ప్రాంతంలోని అన్ని రాష్ట్రాల కన్నా ఎక్కువగా అసోంలోనే చాలా చెట్లు నాశనమైపోయాయి.

ల్యాండ్ మార్క్ తీర్పు

1996 డిసెంబర్‌లో టిఎన్ గోదావర్మన్ తిరుముల్పాడ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన మైలురాయి వంటి తీర్పును 2025 మార్చి 4న మరో సారి సుప్రీం కోర్టు సమర్థించింది. అడవులను పునర్నిర్వచించి, దాని విస్తృతిని అన్నింటినీ నిఘంటువు అర్థం ద్వారా అర్థం చేసుకోవాలని మరో మారు తీర్పు నిచ్చింది. రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, కేంద్ర పాలిత ప్రాంతాల నిర్వాహకులు తమ అధికార పరిధిలోని అడవులను గుర్తించడానికి ఒక నెలలోపు నిపుణుల కమిటీలను ఏర్పాటు చేయడంలో విఫలమైతే, అటవీ ప్రాంతాలు, వర్గీకరించని, కమ్యూనిటీ అటవీ భూములతో సహా భూముల ఏకీకృత రికార్డును తయారు చేయడంలో విఫలమైతే వారు వ్యక్తిగతంగా బాధ్యత వహించాల్సి ఉంటుందని సుప్రీం కోర్టు మార్చి 4న తీవ్ర హెచ్చరిక జారీ చేసింది.

# యువతలో ఫ్యాటీ లివర్ డేంజర్

భారతదేశంలో ఫ్యాటీ లివర్ (కొవ్వు కాలేయం) కేసులు రానురాను ముంచుకొస్తున్నాయి. ఈ కేసుల ప్రాబల్యం 9 శాతం నుంచి 38 శాతం వరకు అమాంతంగా పెరిగిందని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. 2023 లో ఎయిమ్స్ నిర్వహించిన అధ్యయనంలో దాదాపు 35 శాతం కేసులు పిల్లల్లోనే సంభవిస్తున్నాయని గుర్తించారు. గతంలో ప్రతి 1015 మందిలో ఒకరికి ఈ సమస్య గుర్తిస్తే ప్రస్తుతం ప్రతి ఇద్దరిలో ఒకరికి ఫ్యాటీలివర్ కనిపిస్తోంది. ప్రస్తుతం దేశంలో 30 కోట్ల నుంచి 40 కోట్ల వరకు ఫ్యాటీ లివర్ బాధితులున్నారు. ముఖ్యంగా యువతలో ఫ్యాటీలివర్ ముప్పు పెరుగుతోంది.ఐటి ఉద్యోగుల్లో పని ఒత్తిడి, కదలికలేని నిశ్చల జీవనశైలి, కారణంగా 80% మందిలో ఫ్యాటీ లివర్ పొంచి ఉంటోందని వైద్య నిపుణుల అధ్యయనాలు చెబుతున్నాయి. శరీరంలోని ప్రతి అవయవాన్ని సక్రమంగా పనిచేయించే బాధ్యత తీసుకునేది కాలేయమే. కాలేయం జీర్ణవ్యవస్థకు అనుబంధంగా ఉన్న అతిపెద్ద గ్రంథి. ఇది 500కు పైగా ప్రాణాధార పనులు చేస్తుందని, కొవ్వు దశలవారీ పెరిగిపోతే కాలేయం తన విధులను నిర్వర్తించడం మానేస్తుందని వైద్యనిపుణులు చెబుతున్నారు. ఆహారం మొదలు మందుల వరకు కాలేయం మీదుగానే ప్రయాణం సాగిస్తాయని అంటున్నారు.కాలేయ కణజాలంలో 5% కంటే ఎక్కువ కొవ్వు ఉన్నప్పుడు ఫ్యాటీ లివర్ వ్యాధి వస్తుంది. ఫ్యాటీలివర్ తనకుతాను ప్రమాదకారి కాకపోయినా, దీని లక్షణాలు సకాలంలో గుర్తించకపోతే సింపిల్ ఫ్యాటీ లివర్, ఇన్‌ఫ్లెమేషన్ (స్టీటోహెపటిటిస్),ఫైబ్రోసిస్, సిర్రోసిస్ అనే నాలుగు దశల్లో ఫ్యాటీ లివర్ పెరిగిపోతుంది. సిర్రోసిస్ పెరిగితే కాలేయం దెబ్బతినడం శాశ్వతమవుతుంది. కాలేయం పూర్తిగా చెడిపోతేనే కానీ ఫ్యాటీలివర్ (కొవ్వు కాలేయం) లక్షణాలు బయటపడవు. ఫ్యాటీ లివర్ ప్రారంభంలో కనిపించే లక్షణాలపై ఎవరికీ అవగాహన సరిగ్గా ఉండడం లేదు. అందుకని ఫ్యాటీ లివర్ కేసులు చాపకింద నీరులా విస్తరిస్తున్నాయి. ఈ లక్షణాలపై అవగాహన కల్పించడానికి కొన్ని వైద్య సంస్థలు ప్రచారాన్ని ప్రారంభించాయి. ఫ్యాటీ లివర్‌ను చికిత్స చేయకుండా వదిలేస్తే ఇది సిర్రోసిస్, కాలేయ క్యాన్సర్‌తో సహా మరింత తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. ఫ్యాటీలివర్ వ్యాధులు ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ (ఎఎఫ్ఎల్‌డి), నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ (ఎన్ఎఎఫ్ఎల్‌డీ) అనే రెండు రకాలు. మద్యపానం వల్ల ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ (ఎన్ఎఎఫ్ఎల్‌డి) చాలా మంది యువకుల్లో సర్వసాధారణంగా కనిపిస్తుంది.

ముఖ్యంగా జీవక్రియ రుగ్మతలు (మెటబాలిక్ డిజార్డర్లు) అంటే ప్రొటీన్లు, కొవ్వులు, కార్బొహైడ్రేట్లు వంటి స్థూలపోషకాలను శరీరంలో నిర్వహించడం, పంపిణీని చేయడం వంటి ప్రక్రియలు సరిగ్గా జరగకపోవడం వల్ల వచ్చే రుగ్మతలు. శరీరంలో సాధారణ జీవక్రియను అసాధారణ రసాయన ప్రతిచర్యలు మార్చినప్పుడు జీవక్రియ రుగ్మతలు సంభవిస్తాయి. అలాంటి రుగ్మతలు ఉన్నవారిలో ఎన్ఎఎఫ్ఎల్‌డి కనిపిస్తుంది. ఆల్కహాలు అలవాటు లేని వారిలో అధిక బరువు, మధుమేహం, కొలెస్ట్రాల్, థైరాయిడ్ సమ్యలతో నాన్‌ఆల్కహాలిక్ ఫ్యాటీలివర్ ముప్పు పెరిగే అవకాశం ఉంటుంది. అలాగే కాలేయం వాపు వచ్చి, సరిగ్గా పనిచేయలేని పరిస్థితి ఏర్పడితే హెపటిటిస్ వ్యాధి ఏర్పడుతుంది.వైరల్ వ్యాపించడం వల్ల ఇది దాపురిస్తుందని వైద్యులు చెబుతున్నారు. 2030 నాటికి హెపటిటిస్‌ను పూర్తిగా నిర్మూలించాలన్న లక్షాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశిస్తోంది. ఏటా జులై 28 ని ప్రపంచ హెపటిటిస్ దినంగా పరిగణిస్తున్నారు. రొటీన్‌గా హెల్త్ స్క్రీనింగ్ చేసేటప్పుడు ఈ కేసులు బయటపడుతున్నాయని డాక్టర్లు పేర్కొంటున్నారు. 2021లో 50 అధ్యయనాల నుంచి వెలువడిన 62 డేటాలను విశ్లేషించగా, దేశంలోని పెద్దల్లో 38 శాతం మందికి ఎన్ఎఎఫ్ఎల్‌డీ ఉన్నట్టు బయటపడింది. ఈ కేసుల్లో 53.5 శాతం చండీగఢ్ కేసులే కనిపించాయి.

అలాగే పిల్లల్లో 35 శాతం వ్యాపించినట్టు బయటపడింది. ఎందుకు ఈ విధంగా కేసులు అకస్మాత్తుగా పెరిగిపోతున్నాయని పరిశీలిస్తే నగరీకరణ విస్తరించి ఆధునిక జీవనశైలి లోను, ఆహారపు అలవాట్లలోను వస్తున్న మార్పులే ఎక్కువగా ఈ కేసులు పెరగడానికి కారణమవుతున్నాయని తెలుస్తోంది. పట్టణ ప్రాంతాల్లో ఈ కేసుల ప్రాబల్యం 16 నుంచి 32 శాతం వరకు ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో 10 శాతం వరకు ఉంటోంది. కొవిడ్ వ్యాప్తి నేపథ్యంలో చాలా ఐటి కంపెనీలు వర్క్ ఫ్రం హోమ్ విధానాన్ని అనుసరించాయి. కొన్ని కంపెనీలు ఈ పద్ధతిని ఇప్పటికీ కొనసాగిస్తున్నాయి.శరీర కదలికలు లేని నిశ్చల జీవన విధానం, శారీరక వ్యాయామం లేకపోవడం ఒక కారణం కాగా, అధిక కార్బోహైడ్రేట్, మసాలా దినుసులు, కొవ్వు, ఉప్పు అధిక శాతం ఉండే జంక్‌ఫుడ్ ఆరగించడం మరో ప్రధాన కారణమవుతోంది. ఫలితంగా ఎన్ఎఎఫ్ఎల్‌డి ఫ్యాటీలివర్ కేసులకు ఊతం పెరుగుతోంది. అందువల్ల ప్రాసెస్ చేసిన ఆహారాన్ని, చక్కెర పదార్థాలను పరిమితం చేయాలి. ఎన్ఎఫ్ఎల్‌డికి మెటబాలిక్ సిండ్రోమ్‌తో బలమైన సంబంధం ఉంటుంది. మెటబాలిక్ సిండ్రోమ్ అంటే పలు జీవప్రకియల్లో ఏర్పడే విపరీత పరిణామాల వల్ల కలిగే ఇబ్బందుల సమాహారం. ఈ ఇబ్బందులు దీర్ఘకాలిక జబ్బులైన గుండెపోటు, అధిక రక్తపోటు, టైప్ 2 డయాబెటిస్‌కు దారితీస్తాయి.

అయితే ఫ్యాటీలివర్ కేసులు పెరగడానికి ప్రధానంగా పిఎన్‌పిఎల్ఎ 3 అనే జన్యువు కీలకపాత్ర పోషిస్తున్నట్టు నిపుణులు హెచ్చరిస్తున్నారు. పిఎన్‌పిఎల్ఎ 3 జన్యువు మన శరీరంలో అడిపోన్యూట్రిన్ అనే ప్రొటీన్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది కొవ్వులో, కాలేయ కణాల్లో ఉండి కొవ్వు ఉత్పత్తి, విచ్ఛిన్నతను నియంత్రించడానికి సహకరిస్తుంది. ఆహారంలోని కొవ్వులను ప్రాసెస్ చేయడానికి, నిల్వ చేయడంలో సాయపడడానికి, నియంత్రించడానికి ఇది ఉపయోగపడుతుంది. ఈ జన్యువుకు హెపాటోసెల్లర్ కార్సినోమా, స్టీటోసిస్, పె ్రబోసిస్ వంటి కాలేయ వ్యాధులతో సంబంధం కలిగి ఉంటుంది. ఈ జన్యువు పనితీరు కోల్పోతే హైపటోసైట్ (కాలేయ కణాల)లో ట్రైగ్లిజరైడ్ చేరడమే కాక, ఫ్యాటీ లివర్‌కు దారి తీస్తుంది.

సాధారణంగా స్త్రీలలో కాలేయం 7 సెంమీ, పురుషుల్లో 10.5 సెంమీ వరకు పరిమాణం ఉంటుంది. ఫ్యాటీ లివర్ అయితే సాధారణ పరిమాణం కంటే 2 నుంచి 3 సెం.మీ ఎక్కువ ఉంటుంది. ఫ్యాటీ లివర్ రక్తపరీక్షలతో పాటు అల్ట్రాసౌండ్ స్కానింగ్‌లో బయటపడుతుంది. ఉదర భాగంలో కుడివైపు నొప్పి కలిగితే లివర్ సమస్య ఉన్నట్టు భావించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఫ్యాటీ లివర్ చికిత్సకు హెపటోప్రొటెక్టివ్ ఏజెంట్లు, మెటబాలిక్ సిండ్రోమ్‌టార్గెట్ చేసే డ్రగ్స్, న్యూట్రాస్యూటికల్స్ వినియోగిస్తారు. ఫ్యాటీ లివర్ చికిత్సను హెపాటిక్ స్టీటోసిస్ చికిత్స అని కూడా పిలుస్తారు. పెరిగిన రక్తలిపిడ్ స్థాయిలను పూర్వస్థితికి తీసుకురావడం, ఇన్సులిన్ సెన్సిటివిటీ సాధారణీకరణ, వంటి వాటిపై ఈ ఫ్యాటీ లివర్ చికిత్స ఆధారపడి ఉంటుంది. 2019లో నిర్వహించిన అధ్యయనం ప్రకారం ఊబకాయం ఉన్న రెండేళ్ల వయసు పిల్లల్లో కూడా ఫ్యాటీలివర్ ప్రాబల్యం కనిపిస్తోంది. ఇలాంటి పిల్లల్లో పొత్తికడుపు అసౌకర్యంగా ఉండడం, అలసట, కండరాల నొప్పి, ఉబ్బరం, యాసిడ్ రిఫ్లక్స్ (ఉదరంలోని ఆమ్లంపైకి ప్రవహించడం)ఎక్కువగా నిద్రపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

# సాగులోకి సరికొత్త పంట.. తక్కువ నీరు, ఎక్కువ లాభం

జొన్న, తెల్లజొన్న, ఎఱ్ఱజొన్న, పచ్చజొన్న.. ఒకప్పుడు మన పల్లెల్లో విరివిగా కాసిన ఈ జొన్న పంట కాలక్రమంలో కనుమరుగైపోయి.. 'ముళ్ల జొన్న'గా సరికొత్త రూపంలో మళ్లీ వచ్చింది. అనుకూలమైన నేలలు, తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ లాభాలు తెచ్చిపెట్టే ఈ పంటను ఇప్పటికే నిజామాబాద్ జిల్లాలో వందల ఎకరాల్లో సాగు చేస్తుండగా ఇప్పుడు మన దగ్గరా ప్రయోగాత్మ కంగా సాగవుతోంది. ఎ మాఘి జొన్న, తెల్లజొన్న, ఎఱ్ఱజొన్న, పచ్చజొన్న.. ఒకప్పుడు మన పల్లెల్లో విరివిగా కాసిన ఈ జొన్న పంట కాలక్రమంలో కనుమరుగైపోయి.. 'ముళ్ల జొన్న'గా సరికొత్త రూపంలో మళ్లీ వచ్చింది. అనుకూలమైన నేలలు, తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ లాభాలు తెచ్చిపెట్టే ఈ పంటను ఇప్పటికే నిజామాబాద్ జిల్లాలో వందల ఎకరాల్లో సాగు చేస్తుండగా ఇప్పుడు మన దగ్గరా ప్రయోగాత్మ కంగా సాగవుతోంది. విత్తన కంపెనీ ప్రోత్సాహంతో ఎల్కతుర్తి మండల రైతులు ఏడెకరాల్లో పంట వేయగా ప్రస్తుతం ఏపుగా పెరిగి కోతకు వచ్చింది. ఎకరానికి 20 క్వింటాళ్ల దిగుబడి వచ్చే పంటకు క్వింటాల్‌కు రూ.4వేల ధర చెల్లించనుండగా తొలిపంట విజయవంతమైతే వచ్చే యాసంగిలో వరి, మక్కజొన్న కన్నా జొన్న సాగే మేలని రైతాంగం భావిస్తోంది. జిల్లా వ్యవసాయ యవనికపై మరో కొత్త పంట ఆవిష్కృతమైంది. ప్రపంచానికే విత్తన భాండాగారంగా ప్రసిద్ధికెక్కిన మన ప్రాంతం మరో విత్తన పంట పండించేందుకు రైతాంగం కసరత్తు మొదలుపెట్టింది. ఇప్పటికే ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో వందల ఎకరాల్లో రైతులు పండిస్తూ లాభాలు గడిస్తుండగా ఇప్పుడు హనుమకొండ జిల్లాలోనూ రైతులు ఈ పంట సాగు మొదలుపెట్టారు. రెండు మూడు దశాబ్దాల క్రితం వరకు మనం పండించి మరిచిపోయిన జొన్న పంట ఇప్పుడు సరికొత్త రూపంలో మళ్లీ మన ముందుకొచ్చింది. ముళ్లజొన్న పేరుతో వచ్చిన ఈ పంటను ఎల్కతుర్తి మండలంలోని జీల్గుల, జగన్నాథపూర్ గ్రామాల్లో ఏడెకరాల్లో రైతులు సాగుచేస్తున్నారు. ప్రోలైన్ అనే సీడ్ కంపెనీ బైబ్యాక్ పద్ధతిలో ప్రయోగాత్మకంగా సాగు మొదలుపెట్టింది. మొదటి పంటగా సాగుచేస్తున్న పంట విజయవంతంగా దిగుబడి వచ్చినట్లయితే వచ్చే యాసంగి లో రైతులకు లాభదాయకంగా ఉన్న ఈ పంట వైపు అనేక మంది రైతులు మొగ్గుచూపే అవకాశం ఉంది.

**పూర్వకాలపు పంటే అయినా..**

సోర్ఘం అనే నామంతో పిలిచే ఈ జొన్న పంట 30 దేశాల్లో పండిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా 500 మిలియన్ల మంది జొన్నలను మాత్రమే ప్రధాన ఆహారంగా తీసుకుంటారు. సింధూ నాగరికతతో సమాంతరంగా కృష్ణా, గోదావరి నదీ తీర ప్రాంతాల్లో పూర్వకాలంలోనే జొన్నలను పెద్ద ఎత్తున పండించినట్లు చరిత్ర చెబుతోంది. 20 ఏండ్ల క్రితం వరకు మనదేశంలో 15లక్షల మెట్రిక్ టన్నుల జొన్నలు పండిస్తే అది ఇప్పుడు కేవలం 7లక్షల మెట్రిక్ టన్నులకు పడిపోయినట్లు అంతర్జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ(ఇక్రిశాట్) పేర్కొంది. అయితే జొన్న పంట అనేక రూపాంతరాలు చెందుతూ రకరకాల రంగుల్లో సాగవుతోంది. ముఖ్యంగా మాఘి జొన్న, పచ్చ జొన్న, ఎఱ్ఱజొన్న, తెల్లజొన్న ఇంకా అనేక రకాల్లో జొన్నను రైతులు పండిస్తారు. నగేరియా, అమెరికా, ఇథియోపియా, ఇండియా, అర్జెంటీనా, చైనా, బ్రెజిల్ లాంటి దేశాల్లో ఈ జొన్న పంట విస్తృతంగా పండుతుంది. అనేక దేశాల్లో వీటిని నేరుగా తినడంతో పాటు పలు తినుబండారాల్లోనూ వినియోగిస్తారు. ప్రపంచంలో పాడి ఉత్పత్తిలోనూ జొన్న కీలక పాత్ర పోషిస్తున్నది. ఇప్పుడు ముళ్ల జొన్నగా..జొన్న పంట అనేక రూపాంతరాలు చెందుతూ ఇప్పుడు ముళ్ల జొన్నగా వచ్చింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఇప్పటికే బహుళ ప్రాచుర్యం పొందింది.

ప్రతి యాసంగిలోనూ విరివిగా సాగు చేస్తున్నారు. మన వాతావరణం, భూములు కూడా ఈ పంటకు అనుకూలంగా ఉండడంతో ప్రోలైన్ అనే విత్తన కంపనీ ఇక్కడికి ఈ పంటను తీసుకొచ్చింది. ఎల్కతుర్తి మండలంలో ఏడెకరాల్లో సాగు చేస్తున్నారు. ఏపుగా పెరిగి మంచి దిగుబడి అంచనా కనిపిస్తోంది. మరోవారం, పది రోజుల్లో కోతకు వస్తుంది. దీని కంకి చుట్టూరా అత్యంత పదునుతో సన్నని ముండ్లు ఉండడంతో పిట్టలు దీనిపై వాలవు. ఎకరానికి 15 నుంచి 20 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. క్వింటాలుకు రూ.4వేల చొప్పున విత్తన కంపెనీ కొనుగోలు చేస్తుంది. సాధారణ



హార్వెస్టర్‌తోనే ఈ పంటను కోయవచ్చు. ఈ పంటకు చీడపీడలు కూడా తక్కువేనని.. కేవలం మూడు నీటి తడులతో పంట కాలం పూర్తవుతుందని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. దిగుబడిలో గనుక విజయవంతం అయినట్లయితే మక్కజొన్న, వరికి ప్రత్యామ్నాయంగా పండించవచ్చంటున్నారు.

**ఆశాజనకంగానే ఉంది**

నేను ప్రతీసారి యాసంగిలో మక్కజొన్న వేస్తా. ఈసారి సీడ్ కంపినోళ్లు వచ్చి కొత్త పంట ఒక్కసారి వేసి చూడు అని చెప్పారు. వాళ్లను నమ్మి నేను ఈ జొన్న పంటను వేశాను. ఇప్పటివరకైతే మంచిగనే ఉంది. పంట కోసిన తర్వాత దిగుబడి సుత బాగనే వస్తుందనుకుంటున్న. ఈసారి అక్కెరకు వస్తే వచ్చే సంవత్సరం కూడ వేస్తా, మక్కజొన్న కంటే నయంగానే కనవడుతాంది.

**రైతులకు మంచి లాభాలొస్తాయి**

జొన్న పంట పండిస్తే మంచి లాభాలు వస్తాయి. ప్రపంచ దేశాల్లో ఈ జొన్నలకు ఎక్కువగా డిమాండ్ ఉంది. ఎన్ని వందల ఎకరాలైనా విత్తనం ఇవ్వడానికి కంపెనీ సిద్ధంగా ఉంది. మళ్లీ మేమే కొనుగోలు చేస్తాం. ఈ పంట పశుగ్రాసంగా కూడా ఎక్కువగా ఉపయోగపడుతుంది. తక్కువ పెట్టుబడి, తక్కువ నీరుతో ఎక్కువగా లాభం పొందవచ్చు. మక్కజొన్న, వరి కంటే ఎక్కువగా డబ్బులు వస్తాయి. గీసిడి కొండాల్‌రెడ్డి, సీడ్ ఆర్గనైజర్

# సాఫ్ట్‌వేర్ జాబ్స్ వదిలి.. వ్యవసాయం చేస్తున్న కవలలు.

వారిద్దరూ కవలలు. పుట్టింది పల్లెటూరు.. చదివింది బీటెక్.. చేసేది సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు.. రూ. లక్షల్లో జీతం.. అయినా అక్కడ ఇమడలేకపోయారు.. కరోనా సమయంలో ఇంటికి చేరుకున్నారు.. తండ్రి చేస్తున్న వ్యవసాయంపై మక్కువ పెంచుకున్నారు

వారిద్దరూ కవలలు. పుట్టింది పల్లెటూరు.. చదివింది బీటెక్.. చేసేది సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు.. రూ. లక్షల్లో జీతం.. అయినా అక్కడ ఇమడలేకపోయారు.. కరోనా సమయంలో ఇంటికి చేరుకున్నారు.. తండ్రి చేస్తున్న వ్యవసాయంపై మక్కువ పెంచుకున్నారు.. తమ సొంత పొలం వైపు వెళ్లిన వారు నేలతల్లి ప్రేమలో పడ్డారు.. చిన్ననాటి నుంచి మట్టితో ఉన్న అనుబంధాన్ని గుర్తుకుతెచ్చుకున్నారు.. అప్పుడే నిర్ణయించుకున్నారు.. ఉద్యోగాలు వదిలేశారు.. వ్యవసాయం వైపు అడుగులు వేశారు.. అయితే ఇటు ప్రకృతిని, అటు మనిషిని సర్వనాశనం చేస్తున్న రసాయనాలపై కోపం వచ్చింది.. ఆర్గానిక్ వ్యవసాయమే లక్ష్యంగా ముందుకు కదిలారు.. వ్యవసాయ ఉద్యమకారులు విజయ్‌రామ్, జగ్గీవాసుదేవ్ సద్గురు సేవ్ సాయిల్ ప్రోగ్రామ్‌ల ద్వారా 'ప్రకృతి వ్యవసాయం'పై పట్టు సాధించారు. మొదటి సంవత్సరమే 15 ఎకరాల్లో చెలక సేద్యం పేరుతో ఆర్గానిక్ పద్ధతిలో వ్యవసాయం చేసి లాభాలు గడించారు.. ఓ వైపు ప్రకృతిని ఆస్వాదిస్తూ.. మరోవైపు డబ్బులు సంపాదిస్తున్న ఈ అన్నదమ్ముల విజయగాథ ఓ సారి లుక్కేద్దాం రండి. టేకులపల్లి మండలంలోని చింతోనిచెలక గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు కంభంపాటి చంద్రశేఖర్‌రావు– విజయ దంపతుల కుమారులు కంభంపాటి నరేశ్, నవీన్. వీరిద్దరూ కవలలు. వ్యవసాయ ఆధారిత కుటుంబం కావడంతో చిన్నతనం నుంచి తండ్రి చేస్తున్న పనుల్లో సాయం చేస్తూ వచ్చారు. కాలక్రమేన పెద్ద చదువులు చదివి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా స్థిరపడ్డారు. ఈక్రమంలో కరోనా ప్రభావం వల్ల లాక్‌డౌన్ ఏర్పాటు చేయడంతో ఇంటికి చేరుకున్నారు. తండ్రితోపాటు పొలానికి వెళ్తూ వ్యవసాయంపై మక్కువ పెంచుకున్నారు. మనిషి శరీరంలో ఇమ్యూనిటీ తగ్గుటకు కారణం రసాయనాలతో కూడిన పదార్థాలని తెలుసుకున్న సోదరులు రసాయనరహిత పంటలను సాగుపై దృష్టి పెట్టారు. భవిష్యత్ తరాల రైతులకు ఆదర్శంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. అనుకున్నదే తడువుగా ఉద్యోగం వదిలి ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేశారు.

'సేవ్ సాయిల్' లక్ష్యంగా..


విజయ్‌రామ్, జగ్గీవాసుదేవ్ సద్గురు సేవ్ సాయిల్ ప్రోగ్రాంలకు సోదరులిద్దరూ ఆకర్శితులయ్యారు. భవిష్యత్‌తరాలకు మంచి భూమిని అందించేందుకు రసాయనరహిత సేద్యం చేయాలని తెలుసుకున్నారు. ప్రకృతి వనరులతో ఆర్గానిక్ వ్యవసాయం చేసేందుకు నిశ్చయించుకున్నారు. హైదరాబాద్‌లో జరిగే ప్రోగ్రాంలకు హాజరవుతూ ఆర్గానిక్ వ్యవసాయంపై పూర్తిగా పట్టు సాధించారు.

తొలి సంవత్సరమే మంచి ఫలితాలు

ప్రకృతి వ్యవసాయంలో భాగంగా గత వానకాలంలో ఐదెకరాల్లో వరి, రెండున్నర ఎకరాల్లో కూరగాయలు, ఎకరంలో మిర్చి సాగు చేశారు. పంట ప్రారంభం నుంచే పశువుల వ్యర్థాలనే ప్రధాన ఎరువులుగా వినియోగించారు. పంచగవ్య, జీవామృతం, బ్రహ్మాస్త్రం వంటి ఆర్గానిక్ ఎరువులను పిచికారీ చేశారు. దీంతో రూపాయి ఖర్చు లేకుండా అధిక దిగుబడి సాధించి లాభాలు పొందారు. అదేవిధంగా ప్రస్తుతం యాసంగిలో పుచ్చకాయ, కాకర, గుమ్మడికాయ, దోస పంటలు సాగు చేస్తున్నారు.

చెలక– సేద్యం పేరుతో..

వారికి ఉన్న 30 ఎకరాల భూమిలో మొదటి సంవత్సరం 15 ఎకరాల్లో చెలక–సేద్యం అనే పేరుతో



ఆర్గానిక్ వ్యవసాయం చేశారు. గత వానకాలం మూడు ఎకరాల్లో కాకర, బెండ, బీరకాయ, సొరకాయ, కొత్తిమీర, క్యారెట్ వంటి కూరగాయలు పండించారు. వాటిని కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల్లో 240మందికి సరఫరా చేసి ప్రతినెలా రూ.35 వేలు సంపాదిస్తున్నారు. ఐదెకరాల వరి సాగులో రెండున్నర ఎకరాల్లో బ్లాక్ రైస్, రెండున్నర ఎకరాల్లో కుంకుమపువ్వు రైస్ సాగు చేశారు. సహజ వనరులైన జీవామృతం, ఘన జీవామృతం, బ్రహ్మాస్త్రం, అగ్నిఅస్త్రం, పశువుల వ్యర్థాలతో తయారు చేసిన మందులను మాత్రమే పిచికారీ చేసి మంచి దిగుబడి సాధించారు. బ్లాక్ రైస్ ఎకరాకు 20 బస్తాల చొప్పున 50బస్తాలు పండాయి. వాటిని బియ్యం పట్టించి ఆసక్తి గల వారికి విక్రయించారు. బ్లాక్ రైస్ 25కిలోల బ్యాగ్‌ను రూ.2500, కుంకుమపువ్వు రైస్ 25కిలోల బ్యాగ్‌ను రూ.1800 చొప్పున విక్రయించారు. వరి పంటతో లాభం రూ.2 లక్షలు వచ్చింది. అలాగే లావు మిరప ఎకరాకు 8క్వింటాలు వచ్చాయి. వాటిని కారంపొడి చేయించి కిలో రూ.600 చొప్పున కొంత, మిర్చి కిలో రూ.350 చొప్పున కొంత విక్రయించగా మొత్తం రూ.3 లక్షల లాభం వచ్చింది.

ఉద్యోగంలో తృప్తి లేదు..

మాది వ్యవసాయ ఆధారిత కుటుంబం. పొలంలోకి వెళ్లినప్పుడు ఎంతో హాయిగా అనిపించేది. కానీ చదువు నిమిత్తం దూరంగా ఉన్నాం.. మంచి ఉద్యోగం సాధిం చాం. అక్కడ సంతృప్తి లేకపోవడంతో వ్యవసాయం చేయాలని నిర్ణయించుకున్నాం. ఆర్గానిక్ వ్యవసాయం చేసి భూమిని కాపాడాలని అనుకున్నాం. మా చుట్టుపక్కల రైతులకు ఈ వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్నాం.

'ప్రకృతి వ్యవసాయం' చేయాలిద..

రైతులు పండించిన పంటను ప్రతిఒక్కరూ ఏదో రూపంలో ప్రతిరోజు తింటున్నారు. కానీ ఆ ఆహారంలో హాని కలిగించే రసాయనాలు ఉంటున్నాయి. కృత్రిమ ఎరువులు, పురుగుమందులు వాడడంతో పెట్టుబడి పెరిగి రైతులు అప్పుల పాలవుతున్నారు. దాన్నిచూసి కొంతమంది రైతులనైనా ప్రకృతి వ్యవసాయం వైపు తీసుకురావాలని నిర్ణయించుకున్నాం. ఉద్యోగం వదిలి ఆర్గానిక్ వ్యవసాయం వైపునకు వచ్చాము.

# బుగ్గ సేంద్రియ పాలు..!



చీనీ చెట్లకు వచ్చే వ్యాధుల నివారణకు పురుగు మందులతో అలసిపోయి పాలేకర్ సూచించిన ప్రకృతి వ్యవసాయాన్ని ప్రారంభించడానికి ఒక దేశీ ఆవుతో మొదల్కె గేదెలతో సహా రోజుకు 200 లీటర్ల పాలను ఉత్పత్తి చేసి సేంద్రీయ పరంగా విక్రయిస్తున్న బుగ్గ సుబ్బారెడ్డి. ఇతని పూర్తి పేరు సంసాని సుబ్బారెడ్డి. ఊరు కడప మండలం వెంకట గారి పల్లి. కడపలో బీటెక్ పూర్తి చేసి వ్యవసాయము మీద ఆసక్తితో తన దగ్గర ఉన్న 20 ఎకరాలలో చీనీ తోటను ప్రారంభించాడు.సుబ్బారెడ్డిది వ్యవసాయ నేపథ్యం, ఉన్నత చదువులు చదివిన తరువాత ఎలాంటి ఉద్యోగ ప్రయత్నాలు చేయకుండా వ్యవసాయం మీద ఉన్న మక్కువతో వ్యవసాయరంగంలోనే స్థిరపడ్డాడు. 20 ఎకరాలలో బత్తాయి సాగు ఉంది. 2005వ సంవత్సరములో బత్తాయి మొక్కలు నాటి 2010 వరకు రసాయనాలు కూడా ఉపయోగించి 2010 నుంచి రసాయనాలను పూర్తిగా మానివేసి సేంద్రియ పద్ధతులు మొదలుపెట్టాడు. సేంద్రియ సాగు చేయాలంటే పాడి పశువులు తప్పనిసరి అని గ్రహించి 2015వ సంవత్సరం నుండి పాడి పశువులను కొనుగోలు చేస్తూ వస్తున్నాడు. ప్రస్తుతానికి 50 గేదెలు, 10 నాటు ఆవులు ఉన్నాయి. వీటి మేత కొరకు 10 ఎకరాలలో సూపర్ నేపియర్, 4 ఎకరాలలో కో–4 గ్రాసాన్ని పెంచుతున్నాడు. పశువులకు మేత కోసం సూపర్ నేపియర్, కో–4 గ్రాసంతోపాటు వేరుశనగ చెక్క, వరిగడ్డి, అలసంద పొట్టు, శనగచెత్త, అలసంద మొక్కలు, తవుడు అందిస్తున్నాడు. పశువులకు ఆహారం కొరకు బయట నుంచి ఏమీ కొనుగోలు చేయడం లేదు. ప్రతిరోజు సగటున 200 లీటర్ల గేదె పాలు, లీటరు 70/–ల చొప్పున 20 లీటర్ల ఆవుపాలు పొందుతూ లీటరు 80/–ల చొప్పున అమ్మకం చేస్తున్నాడు. పాల దిగుబడి తగ్గకుండా చూసుకుంటూ అవసరమయితే పాడి పశువుల కొనుగోలు చేసుకుంటూ వస్తున్నాడు.

చీనీ తోటలో కాయలు వచ్చే సమయానికి మరియు వచ్చిన తరువాత 3 ఏళ్ల వరకు వ్యాధుల నివారణకు అతను చెట్లకు కొట్టని పురుగు మందు లేదు. వచ్చే దిగుబడి కన్నా పురుగుమందులకు అయ్యే ఖర్చు ఎక్కువగా ఉంది. ఆ సమయంలో పాలేకర్ సూచించిన గో ఆధారిత ప్రకృతి వ్యవసాయానికి మారడం జరిగినది. దీనికి ముఖ్యముగా దేశీ ఆవు పేడ అత్యవసరం. ఎందుకంటే ప్రకృతి కషయాలు తయారు చేయాలంటే దేశీ ఆవు పేడ తప్పనిసరి. ఈ గోఆదారిత వ్యవసాయములో దిగుబడి కోసం సమయం వెచ్చించిన సుబ్బారెడ్డి తరువాతి మూడు ఎండ్లలో రెట్టింపు దిగుబడి మరియు రుచికరమయిన కాయలతో విజయవంతముగా పురుగు మందులు లేని చీనీ కాయలు సాధించాడు. అదే మూడు సంవత్సరాలలో మరో వైపు సేంద్రియ పాలను కుడా ఉత్పత్తి చేసాడు.ఈ ప్రకృతి వ్యవసాయం కోసం మంచి ఒంగోలు దేశీ ఆవు కోసం మమ్మల్ని సంప్రదించడం జరిగినది. దేశీ ఆవు ను కొనుగోలు చేసిన తర్వాత ఆవు ద్వారా వచ్చే పాలను ఇంటి వద్దనే విక్రయించడం మొదలుపెట్టాడు. అతని దగ్గర అంతకు మునుపు ఉన్న గేదెలతో ఇంటి దగ్గరకు వచ్చి గేదె పాలు వేపించుకునే ప్రైవేటు డ్కెరీ వారు వెన్న శాతం ప్రకారం లీటరుకు 40 రూపాయలు మాత్రమె వచ్చేవి.వ్యవసాయములోనే గాక పాలలో కూడా ఎటువంటి కల్తీ లేకుండా సేంద్రియ పాలను ఉత్పత్తి చేయాలని నిర్ణయించుకున్నాడు. ఆ పశు వులకు సరి కొత్తగా పశువుల పాక ఏర్పాటు చేసి సేంద్రియ పద్దతిలో ఎటువంటి మందులు మరియు రసాయనాలు వాడని గడ్డిని మేతగా ఇవ్వడం ప్రారంభించాడు. ఈ విధమయిన దేశీ పాల యొక్క ప్రాముఖ్యత తెలిసిన వాళ్ళు తన ఊరిలో కూడా సేంద్రియ పాలకు మంచి డిమాండు ఏర్పడి మొదటగా లీటరు 50 రూపాయలకు విక్రయించాడు. అంతేగాక తన వద్ద ఉన్న మూడు నాటు గేదెలకు వచ్చే పాలను కూడా లీటరు రూ.50లకు విక్రయించేవాడు. తద్వారా ఎక్కువ డిమాండ్ రావడంతో కడపలో బుగ్గ సేంద్రియ పాలు అని షాపు ప్రారంభించాడు. అదే క్రమములో ఎక్కువ దేశీ ఆవు పాలు ఇచ్చే గిర్ జాతి ఆవులను మరియు ఇంకా కొన్ని గ్రేడేడ్ ముర్రా జాతి గేదెలను కొనుగోలు చేసాడు. ప్రస్తుతం రోజుకు ఈ దేశీ ఆవులు మరియు గేదెల నుండి 200 లీటర్లకు పైగా సేంద్రియ ఆవు మరియు గేదె పాలను ఉత్పత్తి చేసి లీటరు గేదె పాలు 70 /– లకు, దేశీ ఆవు పాలు అయితే లీటరు 80/– లకు విక్రయిస్తూ సేంద్రియ ఆవు పాలకు మార్కెట్ చేయడం జరిగినది.

ఇతనిని ఆదర్శముగా మరి కొందరు అదే లైన్లో చాల వరకు సేంద్రియ ఆవు పాలు మరియు పల్లె పాలు అని పేర్లతో అవుట్ లెట్లు ప్రారంభించారు. మాములుగా అయితే మన రైతు పేరు సంసాని సుబ్బారెడ్డి. ఈ సేంద్రియ పాలు ప్రారంభించిన తరువాత అతని ఇంటి పేరు బుగ్గ సుబ్బారెడ్డిగా మారిపోయింది. ఈ విధముగా యువరైతు తన ఆలోచన పరిధిని మార్చుకోవడం వలన మిగతా పాడి రైతులకు ఆదర్శంగా నిలిచాడు.

# రైతులకు గుడ్ న్యూస్.. ఈ మెషీన్‌తో అడవి పందులు, కోతుల పరార్



అడవి పందులు, కోతుల బారి నుంచి పంట పొలాలకు రక్షణ కల్పించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీలో భాగమైన అఖిల భారత సకశేరుక చీడల యాజమాన్య విభాగం ప్రత్యేకంగా 'జీవ ఆర్తనాద' యంత్రాన్ని తయారుచేసింది.

అడవి పందులు, కోతుల బారి నుంచి పంట పొలాలకు రక్షణ కల్పించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీలో భాగమైన అఖిల భారత సకశేరుక చీడల యాజమాన్య విభాగం ప్రత్యేకంగా 'జీవ ఆర్తనాద' యంత్రాన్ని తయారుచేసింది. ఈ యంత్రం సహాయంతో 5 నుంచి 10 ఎకరాల విస్తీర్ణంలోని పంటలను అడవి పందులు, కోతుల బారి నుంచి రక్షించుకోవచ్చు. ఈ యంత్రం నుంచి వెలువడే శబ్దాలు, వివిధ రకాల జంతువుల అరుపులకు అడవి పందులు, కోతులు పారిపోతాయి. దీనిని వర్సిటీ అధికారులు ప్రయోగాత్మకంగా పరీక్షించగా 80–90 శాతం పంట నష్టాన్ని తగ్గించుకోవచ్చునని తేలింది.


యంత్రం ఎలా పనిచేస్తుంది?

జీవ ఆర్తనాద యంత్రంలో స్పీకర్, మదర్ బోర్డు, బ్యాటరీతో కూడిన ఒక బాక్స్ ఉంటుంది. మదర్‌బోర్డులో పలు రకాల జంతువుల అరుపులను రికార్డు చేసి పెడతారు. ముఖ్యంగా అడవి పందులను భయపెట్టే పులులు, అడవి కుక్కలు, చిరుత పులులు ధ్వనులను నిక్షిప్తం చేస్తారు. ఇది పూర్తిగా సోలార్ ప్యానెల్, బ్యాటరీతో పనిచేస్తుంది. రైతులు ఈ పరికరాన్ని ఒక స్టాండ్ సాయంతో పంటకు అడుగు దూరంలో కాస్త ఎత్తులో అమర్చుతారు. రాత్రి సమయంలో ఈ బాక్స్ ను ఆన్ చేయడం వల్ల అందులో నుంచి వచ్చే జంతువుల అరుపులకు అడవి పందులు భయపడి పంట పొలాల వైపు రాకుండా వెళ్లిపోతాయి. బ్యాటరీ ఒక్కసారి ఫుల్ అయితే రోజుకు 18–20 గంటలు పనిచేస్తుంది. బ్యాటరీ ఐదేండ్లపాటు పనిచేస్తుంది. ఈ పరికరాన్ని అమర్చిన ప్రదేశం నుంచి 5–10 ఎకరాల పరిధి వరకు ప్రభావం ఉంటుంది. ఈ ఆర్తనాద యంత్రాన్ని రైతులు తమ స్మార్ట్‌ఫోన్‌తో అనుసంధానం చేసి ఆపరేట్ చేసుకోవచ్చు. ఈ యంత్రాలు వ్యవసాయ యూనివర్సిటీలోని అఖిల భారత సకశేరుక చీడల యాజమాన్య విభాగంలో లభిస్తాయి. దీని ధర రూ.26 వేలు. అవసరమైన రైతులు 9490806018 నంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు.

# మహేంద్రజాలం చూడాల్సిందే!







తూర్పుకనుమల్లో అందాలు నెలకొన్న కొండలు మహేంద్రగిరులు. ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో పర్వత శ్రేణులపై ప్రకృతి ఎప్పుడూ పరవశిస్తూ ఉంటుంది. చెట్లు, చేమలతో పచ్చలపేరులా మెరిసిపోతున్న మహేంద్రగిరుల్లో.. అక్కడక్కడా వజ్రాలు పొదిగినట్టుగా అపురూప ఆలయాలు దర్శనమిస్తాయి. ముత్యాలు కుమ్మరించినట్టుగా నీటి చెలమలు కనిపిస్తాయి. ఈ గిరులకు ఏడాదంతా పర్యాటకుల తాకిడి ఉంటుంది. ముఖ్యంగా శివరాత్రి సందర్భంగా వేల మంది భక్తులు తరలి వస్తారు. ఇక్కడి పాండవుల ఆలయాలను సందర్శిస్తారు. ఆ చుట్టుపక్కల వాళ్లు ప్రతిష్ఠించిన మహాలింగాలను భక్తితో పూజిస్తారు. శ్రీకాకుళం జిల్లా మందస మండలం సింగుపురం సమీపంలో ఉంటాయి మహేంద్రగిరులు. సముద్ర మట్టానికి ఐదువేల అడుగుల ఎత్తులో ఉన్నాయివి. అరుదైన వృక్షసంపద వీటి సొంతం. వనవాసకాలంలో పాండవులు మహేంద్రగిరులపై కొంతకాలం గడిపారని చెబుతారు. ఆ సమయంలో ఒక్కొక్కరూ ఒక్కో మందిరాన్ని నిర్మించుకొన్నారని స్థానిక కథనం. అందుకు తగ్గట్టుగా ఇప్పుడు అక్కడ పాండవుల పేరిట ఆలయాలు కనిపిస్తాయి. ధర్మరాజు, కుంతీదేవి ఆలయాలు ఒక ప్రదేశంలో ఉండగా.. భీమసేనుడి ఆలయం ఎత్తయిన శిఖరంపై కనిపిస్తుంది. అక్కడికి కొంత దూరంలో అర్జునుడు, నకుల, సహాదేవుల ఆలయాలు ఉన్నాయి. వీటి పరిసర ప్రాంతాల్లో పాండవులు ప్రతిష్ఠించారని భావించే లింగాలు కనిపిస్తాయి. కాలప్రవాహంలో ఆలయాలన్నీ శిథిలావస్థకు చేరుకున్నాయి. అయినా.. వాటి ప్రాశస్త్యం మాత్రం తగ్గలేదు. ఏటా శివరాత్రి సందర్భంగా మహేంద్రగిరులపై జరిగే ఉత్సవాలకు భక్తులు తండోపతండాలుగా తరలివస్తారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్ నుంచి కూడా భక్తులు వస్తుంటారు. పిల్లలు, పెద్దలు వ్యయప్రయాసలకోర్చి సాహసయాత్రకు పూనుకుంటారు. శివరాత్రికి ఒకరోజు ముందుగానే భక్తులంతా గిరులపైకి చేరుకుంటారు. పూజాసామగ్రి, మంచినీళ్లు, ఆహారం, పళ్లు అన్నీ వెంట తెచ్చుకుంటారు. శివరాత్రి ఉపవాస దీక్షలో ఉంటారు. భజనలతో రాత్రంతా జాగరణ చేస్తారు. మర్నాడు భోజనాలు చేసుకొని తిరుగు ప్రయాణం అవుతారు. శివరాత్రి సందర్భంగా జనంతో కిటకిటలాడే మహేంద్రగిరులు ఆ తర్వాత బోసిపోతాయి. సాహస యాత్రికులు మాత్రం తరచూ ఇక్కడికి వస్తుంటారు. ఇలా వెళ్లాలి.. మహేంద్రగిరుల యాత్రకు సాహసంతో పాటు ఓపిక కూడా ఉండాలి. ముందుగా శ్రీకాకుళం, ఇచ్ఛాపురం నుంచి బస్సుల్లో మందస మండలం సింగుపురం చేరుకోవాలి.

మహేంద్రగిరులకు సమీపంలో ఉన్న రైల్వే స్టేషన్ పలాస. ఇక్కడి నుంచి మందస మీదుగా సింగుపురం చేరుకోవచ్చు. బస్సులు, ఆటోలు అందుబాటులో ఉంటాయి. సింగుపురం నుంచి వాహనాల్లో.. చొంపాపురం మీదుగా ఆంధ్రా-ఒడిశా సరిహద్దు గ్రామమైన రాజబసకు వెళ్లాలి. ఆపై కాలినడక మొదలవుతుంది. దాదాపు 28 కిలోమీటర్లు నడవాల్సి ఉంటుంది.



# మమ్మీలను చూసొచ్చాం..!


గీజా పిరమిడ్‌లో... గ్రేట్ పిరమిడ్‌కు రెండు ద్వారాలు ఉన్నాయి. ఒకటి ఫారో చక్రవర్తి కోసమైతే, రెండోది ప్రజలకోసమట. సందర్శకులను ఒక ద్వారం నుంచే అనుమతిస్తున్నారు. లోపలకు వెళ్లి కింగ్స్ ఛాంబర్‌ను చూశాం. దీంట్లోనే కూఫూ తనకోసం నిర్మించుకున్న సమాధి ఉంది. ప్రస్తుతం నాలుగు పిరమిడ్లను మాత్రమే సందర్శకులకు అనుమతిస్తున్నారు. ఒక్కో పిరమిడ్ వెనక మూడు చిన్న పిరమిడ్లను రాణులకోసం నిర్మించారు. అవి చూశాక దగ్గర్లోనే ఉన్న వ్యాలీ ఆఫ్ నైలులోని స్ఫింక్స్ చూడ్డానికి వెళ్లాం. మనిషి మొహం, సింహం శరీరం గల పౌరాణిక రూపమే స్ఫింక్స్. ఒక సున్నపురాతి కొండనే ఆ విధంగా మలిచారట. ఆ ముఖం ఫారో కాఫ్రాది అని చెబుతారు. దీన్ని క్రీ.పూ. 2613-2494లో నిర్మించినట్లు తెలుస్తోంది.

తరవాత మజిలీ ఈజిప్టు మ్యూజియం... అందులో 1,20,000కి పైగా పురాతన వస్తువులూ 12 మమ్మీలూ ఉన్నాయి. దీన్ని 1902లో నిర్మించారట. 2011లో ఈజిప్టులో జరిగిన తిరుగుబాటులో కొన్ని విగ్రహాలనూ రెండు మమ్మీలనూ ఆందోళనకారులు ధ్వంసం చేశారట. ఇందులో ప్రధానంగా చూడదగ్గది టూటన్‌కామెన్ మమ్మీని ఉంచిన బంగారు శవపేటిక. ఇది ప్రపంచంలోకెల్లా ఖరీదైన శవపేటికగా పేరొందింది. అప్పట్లో ఆయన ముఖానికి 14 కిలోల బంగారు తొడుగు తొడిగారు. ఆయనకోసం చేయించిన బంగారు మంచం, కుర్చీ, నగలు కూడా అక్కడ ఉన్నాయి. తరవాతిరోజు కైరోలోని ఒక మార్కెట్‌ని సందర్శించాం. ఈజిప్షియన్లలో అత్యధికులు ముస్లింలే. ముఖ్య భాష అరబ్బీ. కైరోలో చాలావరకూ ఇండ్లకు ప్లాస్టరింగ్ చేయడం తక్కువ. అక్కడ వర్షపాతం చాలా తక్కువ. దాంతో ముందు మాత్రమే చేస్తారట.




**ఆస్వాన్ నగరంలో...**

మర్నాడు ఆస్వాన్ సిటీకి బయలుదేరాం. ఆస్వాన్‌లో ఆనకట్టను 'హై డ్యామ్' అని పిలుస్తారు. ఈ నిర్మాణంవల్ల లోతట్టు ప్రాంతం ముంపునకు గురైంది. అందులో ఆస్వాన్ ఆలయం, ఫిలై ఆలయం, అబుసింబల్ ముఖ్యమైనవి. అయితే యునెస్కో సహకారంతో వాటిని ఎత్తైన ప్రదేశాలకు తరలించారు. ఈ చుట్టుపక్కల న్యూబియన్ అనే పురాతన తెగ ఉన్న గ్రామం కూడా ముంపునకు గురయింది. వారి భాష న్యూబియన్. దీనికి లిపి లేదు. వారికి తప్ప ఎంత ప్రయత్నించినా వేరే ఎవరూ ఆ భాష నేర్చుకోలేరని తెలిపాడు గైడ్. వాళ్లను అత్యంత ప్రాచీన ఈజిప్షియన్లుగా చెప్పవచ్చు. మరబోటులో వెళ్లి ఫిలై ఆలయాన్ని సందర్శించాం. ఇందులోని దేవత పేరు ఐసిస్. ప్రాచీన ఈజిప్షియన్లు నిర్మించిన చిట్టచివరి ఆలయం ఇదేనట. దీన్ని వాళ్లు దేవతలుగా ఆరాధించే ఓజిరిస్, ఐసిస్‌లు పుట్టిన ప్రదేశంగా విశ్వసిస్తారు. కాలక్రమంలో క్రిస్టియన్లు దీన్ని చర్చిగానూ ఉపయోగించారు. పురాతన ఈజిప్షియన్లు తాము ఆరాధించే దేవతలని మానవరూపంలో కాకుండా జంతురూపంలోనే ఎక్కువగా పూజించేవారు. అందుకే ఆలయగోడలమీద ఎద్దు, గద్ద, నక్క, మొసలి రూపంలో మలిచిన విగ్రహాలన్నీ ఆ కోవకే చెందుతాయి. నైలునదిలో ఆస్వాన్ నుంచి లక్సర్‌కు పడవలో బయలుదేరాం. దారిలో పిరమిడ్లకోసం తవ్విన గ్రానైట్ క్వారీనీ, అసంపూర్తిగా వదిలేసిన ఒబిలిస్క్‌నీ చూశాం. ప్రాచీన ఈజిప్షియన్లు ఒంటిరాయి స్తంభాలను నిర్మించి వాటిమీద రాజుల గురించి చెక్కించేవారు. నైలునది దక్షిణం నుంచి ఉత్తరానికి 6,853 కిలోమీటర్లు ప్రవహించి, రెండు పాయలుగా చీలి మధ్యధరా సముద్రంలో కలుస్తుంది. ఈజిప్టు మొత్తం నైలునది మీదే ఆధారపడి ఉందంటే అతిశయోక్తి కాదు. అందుకే అక్కడివాళ్లంతా 'నో నైల్, నో ఈజిప్ట్' అంటుంటారు. ఎక్కడో చిన్న చిన్న పాయలుగా మొదలైన నైలు నది ఈజిప్టుకే వరప్రదాయని అని చెప్పవచ్చు. పడవలో సాయంత్రం ఆరు గంటలకు కొమాంబు ఆలయానికి చేరుకున్నాం. ఈ ఆలయాన్ని మొసళ్ల దేవతకోసం నిర్మించారు. 22 మొసళ్లనూ గుడ్లనూ మమ్మీలుగా చేసి ప్రదర్శిస్తున్నారు. మర్నాడు ఉదయం నాలుగు గంటలకు అబుసింబల్ దర్శించడానికి బయలుదేరాం. 300 కి.మీ. దూరం సహారా ఎడారిలోనే ప్రయాణం. దారిలో ఒక్క ఊరు కూడా కనబడదు. గొప్ప ఫారో చక్రవర్తిగా పేరొందిన రామ్‌సీస్ ఖిఖి నిర్మించినదే అబుసింబల్ ఆలయం. ఆనకట్ట కారణంగా ముంపునకు గురవడంతో దీన్ని ఇక్కడకు తరలించారు. ఇది రెండు ఆలయాల సముదాయం. ఒకటి రామ్‌సీస్ కోసమైతే, రెండోది ఆయన భార్య నెఫెర్టారికోసం. ఇది ఒకటే రాతితో నిర్మించిన భారీ విగ్రహాల సముదాయం. ఆ అద్భుత శిల్పకళా సంపదను దర్శించి, తిరిగి ఓడ దగ్గరకు వచ్చేసరికి మధ్యాహ్నం రెండు గంటలయింది. అక్కడినుంచి ఓడలోనే ఎడ్ఫుకి చేరుకున్నాం. ఉదయం ఏడు గంటలకు గుర్రపుబగ్గీలో ఎడ్ఫు ఆలయానికి చేరుకున్నాం. గద్ద ముఖం, మనిషి శరీరంతో గల హోరస్ దేవతకు చెందిన ఆలయం ఇది. ఇక్కడి ఆలయాలన్నీ ముందు భాగం వెడల్పుగానూ ఎత్తుగానూ లోపలికి వెళ్లే కొద్దీ వెడల్పూ ఎత్తూ తగ్గుతూ ఉంటాయి. ఇక్కడ ఉన్న భారీ కుడ్యాలనూ స్తంభాలను చూస్తే ఔరా అనిపించక మానదు. గోడలమీద అప్పట్లోనే ఆపరేషన్లకు అవసరమైన వస్తు సామగ్రినీ కాన్పు సమయంలో తల్లిని కూర్చోబెట్టిన దృశ్యాలనూ చెక్కడం చూసి ఆశ్చర్యపోయాం. చివరి రోజు లక్సర్ పట్టణాన్ని సందర్శించాం. ఇది ఫారోల రాజధాని నగరం. ఇక్కడ ముఖ్యంగా చూడదగ్గవి నాలుగు. మార్చురీ టెంపుల్ ఆఫ్ హాట్సెప్సుట్, కార్నక్ టెంపుల్, వ్యాలీ ఆఫ్ కింగ్స్, లక్సర్ ఆలయాలు. హాట్సెప్సుట్ టెంపుల్ ఓ సూర్యదేవాలయం. ఈ ప్రదేశంలో దొరికిన శిథిలాలతో దీన్ని పునర్నిర్మించారు. ఇందులోని వర్ణచిత్రాలను చూసి ఆశ్చర్యపోవాల్సిందే. వేల సంవత్సరాలు గడిచినా ఎండకు ఎండినా రంగులు మాత్రం వెలిసిపోలేదు. అక్కడి నుంచి వ్యాలీ ఆఫ్ కింగ్స్‌కు బయలుదేరాం.




**సమాధుల్లో మమ్మీలతో..!**

ఈజిప్టుని పాలించిన ఫారో చక్రవర్తులు మరణానంతర జీవితం ఉంటుందని విశ్వసించేవారు. అందుకోసమే భారీ యెత్తున పిరమిడ్లు నిర్మించుకున్నారు. క్రీ.పూ. 1069 నాటికి క్రమంగా వాటిమీద ఇష్టం తగ్గి, సమాధులు నిర్మించుకోవడం ప్రారంభించారు. పిరమిడ్‌లలో ఉంచిన మమ్మీలనూ సంపదలనూ దుండగులు కొల్లగొడుతుండటం కూడా ఒక కారణం కావచ్చు. దాంతో తమ సమాధులను భద్రంగా ఉండేందుకు ఈ వ్యాలీ ఆఫ్ కింగ్స్‌ను ఎన్నుకున్నారు. ఈ భూభాగమే సహజసిద్ధంగా ఏర్పడిన పిరమిడ్ ఆకారంలో ఉంటుంది. దాంతో తరవాతి కాలానికి చెందిన ఫారోలు తాము జీవించి ఉండగానే తమ అభిరుచికి అనుగుణంగా తమ సమాధులని ఇక్కడ తీర్చిదిద్దుకున్నారు. అలాంటివాటిల్లో టూటన్‌కామెన్ సమాధి ఒకటి. కైరో మ్యూజియంలోని మమ్మీలన్నీ ఇక్కడ బయటపడినవే. ప్రస్తుతం ఈ వ్యాలీలో కేవలం మూడింటిలోకే ప్రవేశం ఉంది. భూమిలోపలి పొరల్లో గుహలుగా తొలిచి మరీ వీటిని నిర్మించారు. అద్భుత కుడ్యచిత్రాలతో కూడిన టూటన్‌కామెన్ సమాధిలో అతని మమ్మీని సందర్శించాం. ఆ సమాధిలో అనేక వస్తువులతోబాటు బంగారు తొడుగూ టూటన్‌కామెన్ మమ్మీ బయటపడ్డాయట. మమ్మీనీ, చెక్క శవపేటికనీ ఇక్కడ సందర్శనకు ఉంచి మిగిలిన సంపదను కైరో మ్యూజియంకు తరలించారు. చివరగా లక్సర్ ఆలయానికి వెళ్లాం. ఇది 66 ఎకరాల్లో నిర్మించిన 132 భారీ స్తంభాల సముదాయం. ఇక్కడ రహదారికి ఇరువైపులా మానవశరీరం పొట్టేలు ముఖం కలిగిన విగ్రహాలున్నాయి. పిరమిడ్లతోబాటు ఈజిప్షియన్ల కళాసంపదనీ చూశామన్న తృప్తితో వెనుదిరిగాం.





**వానాకాలం విహారం మనసుకు ఆహ్లాదాన్నిస్తుంది. ప్రయాణంలో కొన్ని చికాకులు ఉన్నా.. చల్లటి వాతావరణం, పచ్చదనంతో పులకించే పుడమి, జలకళ సంతరించుకున్న నదీనదాలు ఇవన్నీ మాన్‌సూన్ పర్యాటకానికి కిక్ ఇచ్చేవే. వానకాలం ప్రయాణాల్లో ఈ జాగ్రత్తలు పాటిస్తే సాధారణ సమస్యల నుంచి సులభంగా బయటపడొచ్చు.**



# వానల్లో వెళ్తున్నారా..

వర్షాకాలం దోమల బెడద నుంచి తప్పించుకోవాలంటే రెప్పలెంట్ దగ్గరుంచుకోవాలి. రెప్పలెంట్ బాండ్స్ కూడా మార్కెట్‌లో లభిస్తున్నాయి. ఎక్కడపడితే అక్కడ నీళ్లు తాగడం మంచిది కాదు. మినరల్ వాటర్ తాగండి. అవకాశం ఉంటే నీటిని కాచి వడగట్టండి. రెయిన్ కోట్, గొడుగు వెంట తీసుకెళ్లండి. వర్షాకాలం విహారంలో ఎక్కువగా ఆకర్షించేవి చిరుతిళ్లు. చిరుజల్లుల వేళ.. వేడివేడిగా ఏది కనిపించినా తినకుండా ఉండలేం. శుభ్రత పాటించని ఫుడ్‌కోర్టుల జోలికి వెళ్లకపోవడం ఉత్తమం. దోమలు, ఈగలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో చిరుతిళ్లు తింటే.. ఇన్‌ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంది. వాతావరణ పరిస్థితులు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలి. వర్షపాతం వివరాలు, పర్యటించదలచిన ప్రాంతంలో పరిస్థితులు వీటి గురించి అంతర్జాలంలో సమాచారం సేకరించి అందుకు తగ్గట్టుగా ప్రయాణ ప్రణాళిక మార్చుకోవాలి.



# ఐస్‌కేఫ్.. కెవ్వుకేక!

ప్రకృతిలో చాలా అందాలున్నాయి. అద్భుతాలున్నాయి. కొన్నింటిని మనిషి సృష్టిస్తే కొన్నింటిని మాత్రం ప్రకృతి ఇచ్చింది. అలా ప్రకృతి ఇచ్చినవి ఎప్పటికీ అద్భుతంగానే ఉంటాయి. భారతదేశంలో ఉన్న ఏకైక ఐస్‌కేఫ్ ఇది. అయితే ప్రకృతిసిద్ధంగా లడఖ్‌లో ఉద్భవించింది. సముద్రమట్టానికి 14వేల అడుగుల ఎత్తులో ఉన్నది. మనాలి -లే హైవే ఈ కేఫ్ కనిపిస్తుంది. దీన్ని మానవులు సృష్టించలేదు. సహజ ప్రకృతి ప్రక్రియ ద్వారా వెలువడింది. ఈ ఐస్‌కేఫ్ బార్డర్ రోడ్ ఆర్గనైజేషన్ అధికారులు వెలుగులోకి తీసుకొచ్చారు. ఇది లే నుంచి 75 కిలోమీటర్ల దూరం ఉన్నది. లడఖ్‌కు వచ్చే సందర్శకులను ఆకర్షించేందుకు ఈ ఐస్‌కేఫ్‌ను ప్రారంభించారు. గుహ మాదిరిగా ఉన్న దీనిలో హాట్‌డ్రింక్స్, నూడుల్స్‌వంటి ఆహార పదార్థాలను వడ్డిస్తున్నారు.



# కొత్త ప్రదేశానికి వెళ్తే ఎక్కడ తినాలో?

ఓ పట్టాన అర్థం కాదు. మంచి హోటల్ ఎక్కడుందో తెలియదు. ఇలాంటి సమయాల్లో చాలామంది ఆన్‌లైన్ రివ్యూలపై ఆధారపడుతుంటారు. ఈ రేటింగ్స్ ఎక్కువగా పర్యాటకులే ఇస్తుంటారు. సదరు రెస్టారెంట్‌కు వెళ్లినప్పుడు వాళ్లకు ఎదురైన అనుభవాన్ని బట్టి రివ్యూలు రాసేస్తుంటారు. అందుకే వాటిని గుడ్డిగా నమ్మెయొద్దు. ఒక ప్రాంతంలో ఉన్న రెస్టారెంట్లు, ఆహార విషయాలు స్థానికులకు తెలిసినంతగా.. చుట్టపు చూపుగా వచ్చిన పర్యాటకులకు అంతగా తెలియకపోవచ్చు. అందుకే ఆన్‌లైన్ రివ్యూలు కాకుండా.. స్థానికుల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకొని ఎక్కడ తినాలో నిర్ణయించుకోవాలి. స్థానిక రుచుల గురించి ఆరా తీయాలి.. ఆరగించాలి. మరో విషయం ప్రయాణాల్లో చాలామంది స్ట్రీట్ ఫుడ్ జోలికి వెళ్లరు. అన్ని సమయాల్లోనూ ఇది సరికాదు. బడ్జెట్‌లో వేడివేడి రుచులు కావాలన్నా.. ఆ ప్రాంతానికే ప్రత్యేకమైన రుచులు ఆస్వాదించాలన్నా స్ట్రీట్‌ఫుడ్ సెంటర్‌కు వెళ్లాలి. అక్కడ రుచికరమైన ఆహారం దొరుకుతుందో లేదో తెలుసుకోవడం కూడా సులభమే! సాధారణంగా స్ట్రీట్‌ఫుడ్ సెంటర్స్‌కు స్థానికులే ఎక్కువగా వెళ్తుంటారు. ఎక్కడ రద్దీగా ఉంటుందో.. అక్కడికి వెళ్లి ఓ పట్టు పట్టేయడమే. రుచి బాగుంటేనే కదా రద్దీ ఎక్కువగా ఉండేది!

# పోకిరిని ప్రేమించిన విద్యాబాలన్!

మ్మాయిలంతా పోకిరిలినే ప్రేమిస్తారని చాలా సినిమాల్లో డైలాగులున్నాయి. వార్తా పత్రికల్లోనూ..టీవీల్లోనూ ప్రేమ వైఫల్యమైన తర్వాత వేసే కథనాల్లోనూ ఇలాంటి పోకిరి కథలెన్నో తెరపైకి వచ్చిన సందర్భాలు కోకొల్లలు. తాజాగా బాలీవుడ్ నటి కూడా అలాంటి పోకిరినే తెలియక ప్రేమించిన సంగతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇంతవరకూ ఎక్కడా తన ప్రేమ కహానీలు పంచుకోని విద్యాబాలన్ తొలిసారి మనసులో మాటలు బయట పెట్టింది. టీనేజ్ లో ఏది ప్రేమనో.... ఏది అట్రాక్షనో తెలియక ప్రేమ అనుకుని ముందుకు వెళ్తుంటారు. కొంత కాలానాకి ఆసక్తి తగ్గిపోయి బ్రేకప్ చెప్పుకుంటారు. ఇలా నేను కూడా బురిడి కొట్టిన దాన్నే అంటూ తెలిపింది అమ్మడు. కాలేజీలో ఉన్నప్పుడు మొదటిసారి ఓ కుర్రాడికి మనసిచ్చిందిట. అయితే కొద్ది రోజులకే అతడు పోకిరి అని తెలియడంతో దూరమైందిట. మళ్లీ ఆ కుర్రాడు ప్రేమిలకు రోజున తారసపడ్డాడుట. విద్యాబాలన్ తారస పడిన ఆసందర్భంలో ఆ ప్రేమికుడు తన మాజీ ప్రేయసితో డేటింగ్ కి వెళ్తున్నానని చెప్పాడుట. అది విని విద్యాబాలన్ కి మైండ్ బ్లాక్ అయిందిట. మగాళ్లు ఇలా ఉంటారా? అని ఒక్కసారిగా ఆలోచన చేసిందిట. ఇలాంటి వాడిని ప్రేమించానా? అని ఎంతో బాధపడిందిట. అయితే ఆ లవ్ మరీ అంత సీరియస్ కాదంటోంది. గాఢంగా ప్రేమించింది మాత్రం సిద్దార్థ్ నే..అతన్నే పెళ్లి చేసుకుని సంతోషంగా ఉన్నట్లు తెలిపింది. మొత్తానికి విద్యాబాలన్ కెరీర్ లో కూడా ప్రేమ కహానీ లు ఉన్నాయని తొలిసారి ఓపెన్ అయింది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట



వైరల్ గా మారాయి. ఇక అమ్మడి కెరీర్ సంగతి చూస్తే విద్యాబాలన్ కి సరైన సక్సస్ పడి చాలా కాలమవుతోంది. సినిమాలైతే చేస్తుంది గానీ అవి అంచనాలు అందుకోవడం లేదు. మూడేళ్లగా సక్సెస్ చూడని నాయిక. ప్రస్తుతం -డు ఔర్...డూ ప్యార్ అనే చిత్రంలో నటిస్తోంది. అలాగే భూల్ భులయ్య-3లో కూడా ఎంపికైంది. టాలీవుడ్ లో ఎన్టీఆర్ బయోపిక్ తో లాంచ్ అయిన సంగతి తెలిసిందే.

కానీ ఆ సినిమా వైఫల్యమో? విద్యాబాలన్ వయసు కారణమో తెలియదు గానీ ఇక్కడ అవకాశాలు రాలేదు.

ఆమె కూడా అంత సీరియస్ గా ప్రయత్నించింది లేదు.

# ఆధునిక స్త్రీవాదం సమాజానికి హానికరం: నోరా ఫతేహి


బాహుబలి మనోహరిగా నోరా ఫతేహి సుపరిచితం. తనదైన అందం డ్యాన్సింగ్ స్కిల్స్ తో ప్రపంచాన్ని ఆకర్షించింది ఈ బయూటీ. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో నోరా ఫతేహి సంచలన వ్యాఖ్యలతో అందరి దృష్టిని ఆకర్షించింది. బాలీవుడ్ లో పెళ్లిళ్లు అన్నీ కేవలం కమర్షియల్ బంధాలు మాత్రమేనని, పేరు గుర్తింపు కోసమే పరిశ్రమలో సెలబ్రిటీలు పెళ్లి చేసుకుంటారని కామెంట్ చేయడం సంచలనమైంది.నోరా ఫతేహి ఆడ- మగ బంధం బాలీవుడ్ లో చాలా భిన్నమైనదని వాదించింది. బాలీవుడ్ లో వివాహాల వెనుక ఉన్న ప్రేరణ ఏమిటన్నదానిపై నోరా చేసిన కామెంట్లు నిజంగా ఒక ప్రకంపనం. దీనిపై బాలీవుడ్ లో ఒక సెక్షన్ గుర్రుగా ఉందని సమాచారం. అయితే నోరా ఇదే ఇంటర్వ్యూలో స్త్రీవాదంపైనా తనదైన శైలిలో వ్యాఖ్యలు చేసింది. దీనిపై ఫ్యాన్స్ లో భిన్నాభిప్రాయాలున్నాయి. కొందరు అభిమానులను నోరా ఆలోచన నిరాశకు గురి చేసింది. ప్రపంచవ్యాప్తంగా మహిళలకు సమాన హక్కులు, గౌరవం కోసం పోరాటం ఒక ముఖ్యమైన సమస్య అనేది నోరా అభిప్రాయం. నోరా వ్యాఖ్యలు స్త్రీవాదంపై అపార్థాన్ని కలిగించాయని కొందరు అభిప్రాయపడ్డారు. ఆధునిక స్త్రీవాదం సమాజానికి హానికరం అని తాను నమ్ముతున్నట్టు నోరా పేర్కొంది. స్త్రీవాదం మన సమాజంపై ప్రతికూల ప్రభావాన్ని చూపిందని నేను భావిస్తున్నాను అని అన్నారు. కుటుంబం మద్దతు లేకుండా మహిళలు పూర్తి స్వాతంత్ర్యం కోసం పోరాడాలనే ఆలోచనకు వ్యతిరేకంగా ఆమె వాదించారు. నిజానికి మహిళలు సహజ సంరక్షకులుగా ఉండాలని విశ్వసించారు. నోరా ఫతేహి మహిళా సాధికారత ప్రాముఖ్యతను గుర్తించినా కానీ, అది కొంత వరకు మాత్రమే కొనసాగాలని విశ్వసించింది. మగవారి వల్లనే స్త్రీలకు అర్థం ఉంటుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. పరిశ్రమలో లింగ వాదాన్ని కూడా నోరా ఫతేహి తనదైన శైలిలో ఖండించడం చర్చనీయాంశమైంది. స్త్రీ వాదం పెచ్చుమీరితే ప్రమాదాన్ని కూడా గుర్తించింది నోరా. పురుషులు కుటుంబ సంరక్షకునిగా బాధ్యతలను భుజానకెత్తుకుంటారు. కుటుంబ పోషణలో తమ పాత్రకు ప్రాధాన్యత



ఇవ్వడానికి స్త్రీలకు స్వేచ్ఛ ఉంటుంది కానీ... సమతుల్యత అవసరమని అభిప్రాయపడింది. ఆర్థిక మద్దతు కోసం ఆడా మగా విధులునిర్వర్తిస్తే ఇరువురూ సమానంగా ఉండాలనుకుంటే, కుటుంబ అదనపు బాధ్యతలను ఎవరు తీసుకుంటారనే ప్రశ్న తలెత్తుతుందని కూడా నోరా అన్నారు. ఓవరాల్ గా స్త్రీ తన కేటాయింపులను గుర్తించి సమతుల్యతను పాటించాలని సూచించింది.

## క్లాస్..మాస్..విజయ్ ప్లాన్

# అదుర్స్..!



లైగర్ డిజాస్టర్ తో కొద్దిపాటి గ్యాప్ తోనే ఖుషి సెట్స్ మీదకు తీసుకెళ్లిన రౌడీ హీరో విజయ్ దేవరకొండ ఆ సినిమా పూర్తి కావస్తున్నా తన నెక్ట్ సినిమా కన్ఫర్మ్ చేయలేదు. ఫైనల్ గా ఒకేసారి తన రెండు సినిమాల ఎనౌన్స్ మెంట్ ఓపెనింగ్ ముహూర్తాలు కూడా జరుపుకున్నాడు. ఖుషి ఆల్మోస్ట్ చివరి దశకు చేరుకోగా పరశురామ్ దర్శకత్వంలో ఒక సినిమా.. గౌతం తిన్ననూరి డైరెక్షన్ లో ఒక సినిమా ఫిక్స్ చేసుకున్నాడు విజయ్ దేవరకొండ. ఈ రెండు సినిమాలు కూడా రెండు పెద్ద బ్యానర్ లు.. టేస్ట్ ఉన్న నిర్మాతలు నిర్మిస్తున్నారు. పరశురాం సినిమాను దిల్ రాజు నిర్మిస్తున్నారు. గౌతం తిన్ననూరి సినిమా సితార ఎంటర్టైన్మెంట్స్ ఫార్చ్యున్ ఫోర్ సినిమాస్ కలిసి నిర్మిస్తున్నారు.పరశురాం తో ఆల్రెడీ గీతా గోవిందం సినిమా చేసిన విజయ్ ఆ హిట్ కాంబోని రిపీట్ చేస్తూ అదే ఫలితాన్ని కూడా రిపీట్ చేయాలని చూస్తున్నాడు. ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటిస్తుంది. ఈ సినిమాకు టైటిల్ గా ఫ్యామిలీ స్టార్ లేదా కుటుంబరావు అని పరిశీలనలో ఉన్నట్టు టాక్. సో పరశురాం సినిమాతో మరోసారి గీతా గోవిందం తరహా పాత్రలోనే విజయ్ కనిపిస్తాడని తెలుస్తుంది. పరశురాం సినిమాలో హీరోలంతా కూడా చాలా సెన్సిబుల్ గా ఉంటారు. హీరోయిన్ పాత్రలకు కూడా మంచి వెయిట్ ఉంటుంది. అందుకే మృణాల్ ఠాకూర్ ని కథానాయికగా ఎంపిక చేసుకున్నారు.గౌతం తిన్ననూరి తో కమర్షియల్ సినిమా చేస్తున్నాడు విజయ్. ఈ సినిమా ప్రీ లుక్ పోస్టర్ తోనే సూపర్ క్రేజ్ వచ్చేలా చేసుకున్నాడు. జెర్సీ సినిమాతో తెలుగులో హిట్ అందుకుని అదే సినిమా హిందీలో కూడా డైరెక్ట్ చేశాడు గౌతం. ఇప్పుడు విజయ్ తో కూడా ఒక స్పోర్ట్స్ డ్రామా సినిమానే చేస్తున్నాడని తెలుస్తుంది. ఈ సినిమాలో హీరోయిన్ గా శ్రీ లీలని ఫిక్స్ చేశారు. విజయ్ శ్రీ లీల కాంబో కూడా అదుర్స్ అనిపించేలా ఉండబోతుంది. గౌతం సినిమా మాస్ సినిమాగా ఉండబోతుందని అర్థమవుతుంది. సో పరశురాం తో క్లాస్.. గౌతం తో మాస్ ఇలా రెండు వర్గాల ప్రేక్షకులను అలరించేలా సినిమాలు చేస్తున్నాడు రౌడీ హీరో. వరుస ఫ్లాపులు వస్తున్నా తను మాత్రం ఎక్కడ తగ్గేదేలేదు అన్నట్టుగా ఉన్నాడు విజయ్ దేవరకొండ. అయితే ముందు రౌడీ హీరో అన్న ఇమేజ్ వచ్చినా విజయ్ సినిమాల ఎంపిక చూస్తుంటే విక్టరీ వెంకటేష్ తరహా కథలు చేస్తున్నాడని అనిపిస్తుంది. వెంకటేష్ లానే అటు క్లాస్ ఇటు మాస్ ఇద్దరిని అలరించేలా సినిమాలు చేశాడు. ఈ క్రమంలో తనని ఆడియన్స్ ఆదరిస్తున్న ఫ్యామిలీ ఎంటర్టైనర్ సినిమాలకే పరిమితం అయ్యాడు. వెంకటేష్ కి స్టార్ ఇమేజ్ తెచ్చిన సినిమాలు ఫ్యామిలీ ఎంటర్టైనర్సే.. అవే వెంకీ మామకి సూపర్ హిట్ ఇచ్చాయి. ఇప్పుడు విజయ్ దేవరకొండ కూడా అదే రూట్ లో క్లాస్ మాస్ అనే తేడా లేకుండా అందరిని అలరించాలని ఫిక్స్ అయ్యాడని తెలుస్తుంది.

## రాశిఖన్నా గ్లామర్ ట్రీట్..

# ఇలా ఊహించలేదు



టాలీవుడ్ మోస్ట్ బ్యూటిఫుల్ హీరోయిన్ లలో రాశిఖన్నా ఒకరు. ఊహలు గుసగుసలాడే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆమె చాలా కాలం టాలీవుడ్ ని ఏలింది. యంగ్ హీరోల అందరితో నటించి అలరించింది. ఆమె నటించిన చాలా సినిమాలు బ్లాక్ బస్టర్ అయ్యాయి. దీంతో ఆమె యూత్ లో మంచి క్రేజ్ కూడా ఉంది. ప్రస్తుతం బాలీవుడ్ లోనూ అదరగొడుతోంది.రాశిఖన్నా సోషల్ మీడియాల చాలా చురుకుగా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన గ్లామర్ ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఆమె షేర్ చేసే ఫోటోలకు విపరీతమైన క్రేజ్ ఉంది. యువత ఆమె ఫోటోలను విపరీతంగా ఇష్టపడుతూ ఉంటారు. తాజాగా ఆమె బ్లాక్ డ్రెస్ లో షేర్ చేసిన ఫోటోలు టూమచ్ హాట్ గా ఉన్నాయి. ఐడబ్ల్యూఎమ్ బజ్ అనే అవార్డ్స్ వేడుకలో రాశి ఖన్నా మెరిసింది. ఆ ఫోటోలను ఆమె షేర్ చేసింది. ఆ డ్రెస్ లో ఆమె టైట్ ఫిట్ బ్లాక్ కలర్ డ్రెస్ ధరించింది. ముందర అందాలు స్పష్టంగా కనిపించేలా అలాగే థైస్ షో కూడా చేసింది. ఇప్పటి వరకు లేనంత హాట్ గా ఆమె కనిపించడం విశేషం.

క్లీవేజ్ అందాలతో రాశి రెచ్చిపోయింది. ఆమె అందానికి అందరూ ఫిదా అయిపోతున్నారు. హాట్ అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఇంత హాట్ ఎప్పుడూ చూడలేదంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఏది ఏమైనా ఈ ఫోటోలను చూసి ఫ్యాన్స్ ఎంజాయ్ చేస్తున్నారు.

కాగా టాలీవుడ్ లో రాశి ఖన్నా చివరిగా థాంక్యూ మూవీలో నటించింది. నాగ చైతన్య జంటగా చేసిన ఈ సినిమా పెద్దగా ఆకట్టుకోలేదు. డిజాస్టర్ గా మారింది. తర్వాత ఆమెకు మళ్లీ తెలుగులో ఛాన్స్ రాలేదు. కాగా షాహిద కపూర్ తో కలిసి ఆమె ఓ వెబ్ సిరీస్ లో నటించగా అది బాగా ఆకట్టుకుంది. ప్రస్తుతం ఆమె చేతిలో తమిళ సినిమాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఆ మూవీ క్లిక్ అయితే ఆమెకు మరిన్ని అవకశాలు వచ్చే అవకాశం ఉంటుంది.



# కవ్వించే చూపులతో రెచ్చ గొడుతోంది



ఉప్పెన సినిమా తో చిన్న వయసులోనే ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ కృతి శెట్టి. మొదటి సినిమాతో వంద కోట్ల క్లబ్ లో చోటు దక్కించుకున్న ఈ అమ్మడు ఆ తర్వాత కూడా ఒకటి రెండు సినిమాలతో సక్సెస్ లను దక్కించుకుని లక్కీ బ్యూటీ అంటూ పేరు దక్కించుకుంది. కానీ ఆ తర్వాత నుంచి ఫ్లాప్స్ పరంపర మొదలు అయ్యింది.ఇటీవల విడుదల అయిన కస్టడీ సినిమా తో మరో పరాజయం ను కృతి తన ఖాతాలో వేసుకుంది. దాంతో ఈమె కు ఆఫర్లు తగ్గాయి అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. కెరీర్ ఆరంభం నుండి కూడా స్కిన్ షో కు దూరంగా ఉంటున్న ఈ అమ్మడు మెల్ల మెల్లగా స్కిన్ షో కి రెడీ అవుతున్నట్లుగా తెలుస్తోంది.స్కిన్ షో చేయడం ద్వారా మాత్రమే ఇండస్ట్రీ లో ఉండగలం అనుకుందో ఏమో కానీ ఇటీవల వరుసగా హాట్ ఫోటోలు షేర్ చేస్తూ వచ్చింది. తాజాగా ఈ ఫోటోలను షేర్ చేసిన కృతి శెట్టి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ రేంజ్ లో అందాల ఆరబోత చేస్తే ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా ఆఫర్లు వచ్చే అవకాశం ఉందని నెటిజన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా కవ్వించే విధంగా చూస్తూ తన చూపులతో రెచ్చగొడుతోంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. ఈ రేంజ్ లో అందాల ఆరబోత చేస్తున్న ముద్దుగుమ్మ కు ముందు ముందు కచ్చితంగా వరుసగా ఆఫర్లు వస్తాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. స్కిన్ షో చేస్తూ ఇండస్ట్రీ లో కొనసాగితే కమర్షియల్ హీరోయిన్ గా మంచి గుర్తింపు దక్కే అవకాశాలు ఉన్నాయి.